f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
18-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 229
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, సోమవారం, తిథి : తదియ మ.12.39 వరకు, నక్షత్రం: చిత్తా, మ:12.07 వరకు, వర్జ్యం: సా.06.07-07.50 వరకు, దుర్ముహూర్తం: మ.12.34-01.22 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.09 వరకు



## తక్కువ వడ్డీతో ప్రభుత్వ రుణం..

పీఎం విశ్వకర్మను ప్రారంభించిన ప్రధాని

ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.13వేల కోట్లను ఖర్చుచేయనుంది

అట్టడుగు వర్గాల ప్రజల కోసమే ప్రభుత్వం పనిచేస్తోంది : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 :** సంప్రదాయ వృత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. కొత్తగా ప్రారంభించిన అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ 'యశోభూమి'లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రసంగించిన మోదీ.. అట్టడుగు వర్గాల ప్రజల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ పథకం కోసం రూ. 13వేల కోట్లను ప్రభుత్వం ఖర్చుచేయనుందని వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.13వేల కోట్లను ఖర్చుచేయనుంది. దీని ద్వారా ..మిగతా 2లో

కొత్త పార్లమెంట్ భవనం నుంచి..



## కొత్త శకం ఆరంభం

పార్లమెంట్‌లో అఖిలపక్షం భేటీ

రాజ్‌నాథ్ అధ్యక్షతన సమావేశం ప్రారంభం

హాజరైన కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు

మహిళా, బీసీ రిజర్వేషన్ బిల్లును ఈ సమావేశాల్లో ఆమోదించాలని కాంగ్రెస్ డిమాండ్

సమావేశానికి తెలుగు రాష్ట్రాల నేతలు హాజరు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 :** ఐదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఇందులో భాగంగా పార్లమెంటు లైబ్రరీ బిల్డింగ్‌లో ఆదివారం సాయంత్రం అఖిలపక్షం భేటీ జరిగింది. ఈ సమావేశాల్లో చర్చించే అంశాలు, ప్రవేశపెట్టే బిల్లులపై అన్ని పార్టీలకు ప్రభుత్వం తెలియజేసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సభ సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కోరనుంది. మరోవైపు సభలో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రాంతీయ పార్టీలు డిమాండు చేస్తున్నాయి. ముఖ్యంగా ఈ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టి, వాటికి ..మిగతా 2లో

### చంద్రబాబు అరెస్టు అక్రమం

అఖిలపక్షం భేటీలో చంద్రబాబు అరెస్టును ప్రస్తావించిన టీడీపీ





పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు
వినాయక చవితి శుభాకాంక్షలు
పండుగ సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున మంగళవారం సంచిక వెలువడదు. పునఃదర్శనం బుధవారం
- యాజమాన్యం

## మీకు మిగిలింది.. 100 రోజులే!

### తెలంగాణ ఇచ్చింది మేమే.. అభివృద్ధి చేసేది మేమే



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నా కల
సోనియాగాంధీ

బీఆర్ఎస్ గద్దె దిగడం ఖాయం: రాహుల్

తుక్కుగూడ 'విజయభేరి' సభలో కాంగ్రెస్ అగ్రనేత ప్రసంగం

కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కుట్ర

ఆ మూడు పార్టీలూ ఒకటే.. కలిసే పనిచేస్తున్నాయి

ప్రజల సొమ్మును దోచుకుంటున్న బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌పై చర్యలేవి?

ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది

కానీ అన్ని ప్రయోజనాలూ ఒక్క కేసీఆర్ కుటుంబానికే అందుతున్నాయి

మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు హామీలు అమలు చేస్తాం

ప్రజలంతా తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి

మహిళల సాధికారత కోసం 'మహాలక్ష్మి' పథకం అమలు చేస్తామని హామీ

### మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే!

మోదీ, కేసీఆర్ మధ్య లోపాయికారీ ఒప్పందం: ఖర్గే



పూర్తి వివరాలు.. 11లో



## ఆసియా కప్ మనదే

ఆసియా కప్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక చిత్తుచిత్తుగా ఓడింది. మొదట 50 ఓవర్లలో 50 పరుగులు చేసిన లంక.. అనంతరం 37 బంతుల్లోనే మ్యాచ్ అప్పగించింది.. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. లంకేయులు నిర్దేశించిన 51 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత ఓపెనర్లు 37 బంతుల్లోనే చేధించారు. దీంతో మరో 263 బంతులు మిగిలి ఉండగానే భారత్ జయభేరి మోగించింది. ఈ విజయంతో భారత్.. సగర్వంగా 8వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

వివరాలు... స్పోర్ట్స్‌లో



## వెనక్కి తగ్గేదేలే..

చైనాపై ఒత్తిడి పెంచిన డబ్ల్యూహెచ్ఓ

**జెనీవా, సెప్టెంబర్ 17 :** కరోనా వైరస్ మహమ్మారి మూలాల నిర్ధారణలో చైనా కచ్చితంగా సహకరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ గెబ్రెయెసస్ పునరుద్ఘాటించారు. వైద్యనిపుణుల బృందాన్ని అక్కడికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వూహాన్ ల్యాబ్ నుంచే కొవిడ్-19 వైరస్ బయటకొచ్చిందని ప్రపంచ వ్యాప్తంగా ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో నిజనిర్ధారణకు పూర్తి సహకారం అందించాలని చైనాను మరోసారి కోరినట్లు ఓ అంతర్జాతీయ మీడియాకు ఆయన తెలిపారు. చైనాతో ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రపంచ దేశాలు ఈ విషయాన్ని చర్చకు తీసుకురావాలని ఆయన కోరారు. వూహాన్ ల్యాబ్‌లో పరిశోధనలకు అనుమతిస్తే, డబ్ల్యూహెచ్ఓ నుంచి బృందాన్ని పంపేందుకు ..మిగతా 2లో



## మాది కిట్లు.. వారివి తిట్లు

పాలమూరు పారుతుంటే కాంగ్రెసోళ్లకు కళ్లు మండుతున్నాయి: మంత్రి హరీష్‌రావు 2

### మంచిమాట

నీ గమ్యం చేరే దారిలో
ఈర్ష్య పడే కళ్ళుంటాయి..
ఎత్తిచూపే వేళ్ళుంటాయి..
వ్యంగంగా మాట్లాడే నోళ్ళు
ఉంటాయి.. బెదిరావో నీ గమ్యం
చేరలేవు.. సాగిపో నిరంతరంగా..
పరిస్థితులు ఎప్పుడూ స్థిరం కాదు..
కష్టం ఎప్పుడు వృథా పోదు...

శుభోదయం

## సర్దార్ పటేల్ లేకుంటే తెలంగాణకి విముక్తి లభించేది కాదు

విమోచన దినోత్సవాలపైనా ఓటు బ్యాంకు రాజకీయాలు

తెలంగాణ స్వాతంత్ర్యోద్యమ చరిత్రను ప్రజలకు దూరం చేశారు

రాజకీయ పార్టీలపై అమిత్షా ధ్వజం




**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (మనం న్యూస్):** ఓటు బ్యాంకు రాజకీయాలతో పార్టీలు తెలంగాణ స్వాతంత్ర్యోద్యమ చరిత్రను సుదీర్ఘకాలం ప్రజలకు దూరం చేశాయని కేంద్ర హోంమంత్రి అమిత్షా అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించేందుకూ సంకోచించాయన్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆయన ..మిగతా 2లో

## మన సమైక్యతే మనకు బలం



ముమ్మందుకు తెలంగాణ ప్రగతి రథచక్రాలు

అభివృద్ధి నిరోధక శక్తులకు పరాజయం తప్పదు: సీఎం కేసీఆర్

బంగారు తెలంగాణ సాధనకు ఐక్యంగా కృషిచేద్దామని పిలుపు

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవాలు

దేశంలోనే తెలంగాణ అనేక రంగాల్లో మొదటి స్థానంలో నిలిచింది

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (మనం న్యూస్):** దేశంలో పెద్ద రాష్ట్రాలను తలదన్నేలా.. అతి పిన్నవయసులోనే తెలంగాణ ప్రగతి రథచక్రాలు ముమ్మందుకు దూసుకుపోతున్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. అభివృద్ధికి అడ్డుపడాలని ప్రయత్నించే శక్తులు పరాజయం పాలుకాక తప్పదని హెచ్చరించారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని పబ్లిక్‌గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నిర్వహించిన వేడుకల్లో సీఎం ప్రసంగించారు. మన సమైక్యతే మనకు బలమని సీఎం స్పష్టంచేశారు. అంతకుముందు గన్‌పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద కేసీఆర్ పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సందేశమిచ్చారు.

**ఎందరో చేసిన కృషి వల్లే..**

తెలంగాణ నేలపై పలు సందర్భాల్లో అనేక పోరాటాలు జరిగాయి. దొడ్డి కొమురయ్య నుంచి చాకలి ఐలమ్మ దాకా.. కుమురంభీం నుంచి రావి నారాయణరెడ్డి దాకా.. ..మిగతా 2లో



# పుట్టినరోజు నాడు ఢిల్లీ మెట్రోలో సందడి చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : ప్రధాని నరేంద్ర మోదీ తన పుట్టినరోజున పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు. వాటిలో భాగంగా ఆయన మొదట ఢిల్లీ ఎయిర్ పోర్ట్ మెట్రో ఎక్స్‌టెన్షన్ లైన్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రపంచంలోని అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ అయిన యశోభూమిని ప్రారంభించడానికి ఇదే మెట్రో రైలులో ప్రయాణించారు.

మెట్రో ప్రయాణం.. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ ఎయిర్ పోర్ట్ వరకు పొడిగించిన మెట్రో ఎక్స్‌టెన్షన్ లైన్ను ప్రారంభించి అనంతరం అదే మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సహచర ప్రయాణికులతో ఆయన కొంతసేపు మాటామంతీ జరిపారు. ఇదే క్రమంలో అనేక అంశాలను ప్రసావించిన ఆయన వాటిపై వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో ఆప్యాయంగా సంభాషించారు.

**చారిత్రాత్మక కట్టడం..**

ఇదే మెట్రో మార్గం కొత్తగా నిర్మించిన అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ యశోభూమి ద్వారక సెక్టార్ 21 మెట్రో స్టేషన్ ను అనుసంధానిస్తుంది. ఇదే రైలులో యశోభూమికి చేరుకుని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ మొదటి దశను ప్రారంభిస్తారు. ఇక ఆయన ప్రారంభించిన ఈ మెట్రో సేవలు మధ్యాహ్నం మూడు గంటల నుంచే అందుబాటులోకి రానున్నాయి.

**పుట్టినరోజు శుభాకాంక్షలు..**

ఇక ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీ 73వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మల్లికార్జున్ ఖర్గే, నితీష్ కుమార్, శరద్ పవార్, అభిషేక్ బెనర్జీ, పినరాయి విజయన్ తదితరులు ఉన్నారు.

**ప్రెసిడెంట్ విషెస్..**

రాష్ట్రపతి ముర్ము రాస్తూ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి పుట్టినరోజు సందర్భంగా మీకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ దూరదృష్టి, సంకల్పబలం తోపాటు మీ బలమైన నాయకత్వంతో మీరు 'అమృత్ కాల్'లో భారతదేశ సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని కోరుకుంటున్నాను. మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యంగానూ సంతోషంగానూ ఉండాలని కోరుకుంటూ మీ అద్భుతమైన నాయకత్వంలో దేశప్రజలకు అన్నివిధాలా ప్రయోజనాలు చేకూర్చాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఇక యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రధాని మోదీని నవ భారత రూపశిల్పిగా అభివర్ణించారు.

**ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్**

ప్రధాని నరేంద్ర మోదీ 73వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు ఆయనకు ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్(ట్విట్టర్) ద్వారా ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ అకౌంట్లో.. 'గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి 73వ పుట్టినరోజు సందర్భంగా నా శుభాకాంక్షలు' అని రాశారు.

# వెనక్కి తగ్గేదేలే..

సిద్ధంగా ఉన్నట్లు చైనాకి ఇప్పటికే లేఖ రాసినట్లు ఆయన గుర్తు చేశారు. యావత్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేసిన కరోనా వైరస్ ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై ఇప్పటి వరకు స్పష్టమైన సమాచారం లేదు. 2019 చివరిలో చైనాలోని వూహాన్ నగరంలో తొలి కేసు నమోదైంది. దీనిపై రెండు విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి. వూహాన్‌లో వైరస్‌లపై పరిశోధన చేసే ల్యాబొరేటరీ నుంచే కొవిడ్-19 వైరస్ బయటకొచ్చిందని కొందరు చెబుతుంటే.. కొవిడ్ సోకిన జంతువు నుంచి మానవులకు వ్యాప్తి చెంది ఉండొచ్చని మరొక వాదన ఉంది. దీనిపై 2021లో డబ్ల్యూహెచ్ఓ ఓ నిజనిర్ధారణ కమిటీని వేసింది. చైనా వైద్య బృందంతో కలిసి పరిశోధనలు చేసిన ఆ కమిటీ.. ఉమ్మడి నివేదికను వెల్లడించింది. వూహాన్ మార్కెట్‌లో ఓ గబ్బిలం నుంచి ఈ వైరస్ మానవులకు సోకి ఉండొచ్చని చెప్పింది. మిగతా వివరాలను మాత్రం బహిర్గతం చేయలేదు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తం కావడంతో నిజనిర్ధారణకు కేవలం డబ్ల్యూహెచ్ఓ బృందాన్ని మాత్రమే అనుమతించాలని డబ్ల్యూహెచ్ఓ పలుమార్లు కోరింది. దీనికి చైనా ఏమాత్రం అంగీకరించడం లేదు. అయినప్పటికీ, తమ దర్యాప్తును విరమించే ప్రసక్తే లేదని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ చెబుతున్నారు. వైరస్ మూలాలపై కచ్చితంగా సమాచారం తెలుసుకుంటామని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. అమెరికా లాంటి అగ్రదేశాల నుంచి ఒత్తిడి వస్తున్నప్పటికీ వూహాన్ ల్యాబ్‌లో వైరస్ పుట్టుకపై నిజనిర్ధారణ చేసేందుకు చైనా నుంచి ఏమాత్రం మద్దతు లభించడం లేదు.

# చంద్రబాబు కనుసన్నల్లోనే స్కిల్ స్కాం: ఏపీ సీఐడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : గత టీడీపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో రూ. 371 కోట్లను మళ్లించినట్లు ఏపీ సీఐడీ మరోసారి స్పష్టం చేసింది. షెల్ కంపెనీలకు నిధులు మళ్లించినట్లు తమ విచారణలో తేలిందని పేర్కొంది. ఆనాటి ఒప్పందంతో తమకు సంబంధం లేదని సీమెన్స్ కంపెనీ చెప్పిందని, పక్కా ప్లానింగ్‌తోనే నిధులు మళ్లించినట్లు తేలిందని ఏపీ సీఐడీ పేర్కొంది. స్కిల్ స్కాంలో ప్రధాన సూత్రధారి చంద్రబాబేనని, ఆయన కనుసన్నల్లోనే స్కాం జరిగిందని తెలిపింది ఏపీ సీఐడీ. కాగా, ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు.. ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.

# తక్కువ వడ్డీతో ప్రభుత్వ రుణం




(మొదటిపేజీ తరువాయి)

లక్షల మంది చేతివృత్తుల కళాకారులకు లబ్ధి చేకూరనుంది. జీ20 అతిథులకు విశ్వకర్మ కళాకారులు తయారు చేసిన ఆకృతులను అందజేశాం. స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో సెంటర్ కీలక పాత్ర పోషిస్తుంది. దీనిద్వారా లక్షలమంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. సమావేశాల టూరిజం విలువ రూ.25లక్షల కోట్లుగా ఉందని.. భారత్‌కు ఎన్నో అవకాశాలున్నాయి. కళాకారులు, చేతివృత్తుల వారు జీఎస్టీ నమోదిత దుకాణాల నుంచే టూల్‌కిట్లను కొనుగోలు చేయాలి. వినాయక చవితి, దీపావళి, ధంతేరాస్ వంటి పండుగల వేళ స్థానిక ఉత్పత్తులనే కొనాలి' అని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17న ప్రారంభించిన ఈ విశ్వకర్మ పథకం ద్వారా ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన 18 వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరనుంది. ఐదేళ్ల కాలంలో రూ.13వేల కోట్లను అందించనుంది. వడ్డీ రాయితీతో రుణాలను మంజూరు చేయనున్న ఈ పథకం ద్వారా దాదాపు 30 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కళాకారులు తమ నైపుణ్యాన్ని అప్గ్రేడ్ చేసుకోవడం, టూల్కిట్ ఇన్సెంటివ్, డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్ను ప్రోత్సహించేందుకు వీలుగా ఈ రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో రుణ సాయంగా 5శాతం రాయితీ వడ్డీతో రూ.లక్ష (18 నెలల రీ-పేమెంట్) మంజూరు చేస్తారు. ఆ తర్వాత రెండో విడతలో రూ.2లక్షల రుణం (30 నెలల రీపేమెంట్) ఇస్తారు. వడ్రంగులు, పడవలు తయారు చేసేవారు, ఆయుధాలు తయారు చేసేవారు, కమ్మరి, ఇనుప పరికరాలు తయారు చేసేవారు, ఇంటి తాళాలు తయారీదారులు, స్వర్ణకారులు, కుమ్మరి (కుండలు తయారుచేసేవారు), విగ్రహాల తయారీదారులు (మూర్తికార్, స్టోన్ కర్వర్, స్టోన్ బ్రేకర్), చర్మకారులు (చెప్పులు తయారుచేసేవారు), తాపీ పనిచేసేవారు (రాజ్‌మేస్త్రీ), బాస్కెట్/మ్యాట్/బ్రూమ్ మేకర్/నార తాళ్లు చేసేవారు; సంప్రదాయ బొమ్మలు తయారుచేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, రజకులు, దర్జీలు, చేప వలల తయారీదారులు ఇందుకు అర్హులు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట నుంచి ఈ పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రకటించారు.

# కొత్త శకం ఆరంభం

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదం తెలపాలని బిజు జనతాదళ్, భారత్ రాష్ట్ర సమితి పట్టు బడుతున్నాయి. అఖిలపక్ష సమావేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం, సామాజిక ఘర్షణలతోపాటు మణిపుర్‌లో పరిస్థితి వంటి అంశాలను లేవనెత్తుతామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ పేర్కొన్నారు. అఖిలపక్ష భేటీ ప్రారంభానికి ముందు పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ భేటీలో అన్ని విపక్ష పార్టీలూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ పార్లమెంట్ సెషన్లోనే ఆమోదించాలని డిమాండ్ చేసినట్టు లోక్సభలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధురి తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని విజ్ఞప్తి చేసినట్టు బీజేపీ మిత్రపక్షమైన ఎన్సీపీ రెబల్ వర్గం నేత ప్రఫుల్ పటేల్ వెల్లడించారు. ఈ బిల్లును ప్రవేశపెడితే ఏకగ్రీవంగా ఆమోదం పొందుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 19న గణేష్ చతుర్థి శుభ సందర్భంలో పార్లమెంట్ కొత్త భవనంలోకి మారనుందన్నారు. కొత్త పార్లమెంట్ భవనం నుంచి కొత్త శకం ఆరంభం కావాలన్న బీజేడీ ఎంపీ పినాకి మిశ్రా.. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కోరారు. కశ్మీర్‌లో ప్రాణాలు కోల్పోయిన భద్రతా సిబ్బందికి అఖిలపక్ష భేటీలో నివాళులర్పించినట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**ఎజెండా ఇదే..!**

19వ తేదీన కొత్త పార్లమెంటు భవనంలోకి మారుతున్న నేపథ్యంలో 18వ తేదీన 75ఏళ్ల పార్లమెంటరీ ప్రస్థానం గురించి చర్చించాలని ఇటీవల విడుదల చేసిన బులిటెన్‌లో లోక్‌సభ, రాజ్యసభలు వెల్లడించాయి. 18వ తేదీ ఉదయం సభా కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సభ ముగించిన వెంటనే ఉభయ సభల్లో 'రాజ్యాంగ నిర్మాణ సభ నుంచి ప్రారంభమైన 75 ఏళ్ల పార్లమెంటరీ ప్రస్థానం- విజయాలు, అనుభవాలు, జ్ఞాపకాలు, పాఠాలు' అన్న అంశంపై చర్చ జరుగుతుందని ప్రభుత్వం పేర్కొంది. తర్వాత 5 బిల్లులను ఉభయ సభల ముందుకు తీసుకు రానున్నారు. ఆగస్టు 3న రాజ్యసభ ఆమో దించిన ది అడ్వకేట్స్ సవరణ బిల్లు-2023, ద ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు-2023 లోక్‌సభ ముందుకు రానున్నాయి. అయితే, ఇవేకాకుండా అకస్మాత్తుగా సంచలన అంశాలను సభ ముం దుకు తేవడం మోడీ ప్రభుత్వానికి అలవాటని, ఈ సమావేశాల్లోనూ ఎవరూ ఊహించని అంశాన్ని సభ ముందుకు తీసుకురావొచ్చని రాజ కీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతంలో ఆర్టికల్ 370 రద్దు బిల్లును అలాగే తెచ్చారని గుర్తు చేస్తున్నారు.

ఆదివారం సాయంత్రం జరిగిన ఈ అఖిలపక్ష భేటీలో లోక్‌సభలో ఉప సభాపక్షనేత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాజ్యసభ పక్షనేత కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి, మాజీ ప్రధాని హెచ్డీ దేవేగౌడ, డీఎంకే కనిమొళి, టీడీపీ రామ్మోహన్ నాయుడు, టీఎంసీ డెరెక్ ఒబ్రెయిన్, ఆప్ తరపున సంజయ్ సింగ్, బీజేడీ సస్మిత్ పాత్ర, బీఆర్ఎస్ నుంచి కే.కేశవరావ్, వైఎస్సార్ నుంచి విజయసాయి రెడ్డి, ఆర్జేడీ మనోజ్ షా, జేడీయూ అనిల్ హెగ్డే, ఎస్పీ నుంచి రాంగోపాల్ యాదవ్‌లు అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు.

**అఖిలపక్షం భేటీలో చంద్రబాబు అరెస్టును ప్రస్తావించిన టీడీపీ**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఆదివారం సాయంత్రం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో టీడీపీ ఎంపీలు తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు వ్యవహారాన్ని లేవనెత్తారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లోనూ ప్రస్తావించనున్నట్టు చెప్పారు. అఖిలపక్ష భేటీ అనంతరం టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ అరెస్టును సమావేశంలో లేవనెత్తినట్టు చెప్పారు. ఇదే అంశాన్ని పార్లమెంట్‌లోనూ ప్రస్తావిస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో చంద్రబాబును సెప్టెంబర్ 9న సీఐడీ అధికారులు అరెస్టు చేయడం రాజకీయ ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా నిరసిస్తూ రోడ్లపైకి వచ్చి ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో ఈ అంశాన్ని టీడీపీ ఎంపీలు లేవనెత్తారు.

# సర్దార్ పటేల్ లేకుంటే తెలంగాణకి విముక్తి లభించేది కాదు



(మొదటిపేజీ తరువాయి)

జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, భావితరాలకు తెలంగాణ స్వాతంత్ర్య పోరాటం గురించి చెప్పేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నించలేదని విమర్శించారు. తెలంగాణ చరిత్రను తప్పుగా చిత్రీకరించేందుకు, మరుగుపరిచేందుకు ప్రయత్నిస్తున్న వారికి ప్రజలే తగిన రీతిలో సమాధానం చెబుతారన్నారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినందించే లక్ష్యంతో ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని చెప్పారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైనవారికి శ్రద్ధాంజలి ఘటించడం, వారు కన్న కలలు నెరవేర్చేందుకు పునరంకితం కావడమే దీని వెనక లక్ష్యమని తెలిపారు. 'నాటి హోం మంత్రి సర్దార్ పటేల్ లేకుంటే తెలంగాణ ప్రాంతం అంత త్వరగా భారతదేశంలో విలీనమయ్యేది కాదు. భారతదేశంలో అప్పటి హైదరాబాద్ రాజ్యం విలీనం కాకుండా స్వతంత్రంగా ఉంటే.. భారతమాత కడుపులో క్యాన్సర్ గడ్డ ఉన్నట్లేనని సర్దార్ పటేల్ అన్నారు. ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత దేశమంతా స్వాతంత్ర్యం పొందినా ఇక్కడ మరో ఏడాది క్రూరమైన నిజాం పాలన కొనసాగింది. నిజాం పాలన, రజాకార్లతో 400 రోజులపాటు ప్రజలు నరకయాతన అనుభవించారు. తెలంగాణ విమోచన కోసం స్వామి రామానంద తీర్థ, ఎం.చెన్నారెడ్డి, కె.వి.నరసింహారావు, విద్యాధర్ గురు, పండిట్ కేశవ్ కోర్టక్కర్, అనభేరి ప్రభాకరరావు, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, కాళోజీ నారాయణరావు, దిగంబరరావు, షేక్ బందగీ, వామన్రావు నాయక్, వాఘ్మారే వంటి మహానుభావులు కృషి చేశారు. తెలంగాణ స్వాతంత్ర్యోద్యమంలో ఆర్యసమాజ్, హిందూ మహాసభ వంటి ఎన్నో సంస్థలు, ఉస్మానియా వర్సిటీలో వందేమాతర ఉద్యమం కీలకపాత్ర పోషించాయి. జాతీయ జెండాను ఎగరవేసినందుకు పరకాలలో 1,500 మందిపై కాల్పులు జరిగాయి. ఆ ఘటనలో పలువురు అమరులు కాగా.. ఎందరో గాయపడ్డారు.

మహారాష్ట్రలోని పర్భణీలో, కర్ణాటకలోని బీదర్లోనూ రైతులు, సామాన్య ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ కష్టాలకు, నిజాం, రజాకార్ల పాలనకు ముగింపు పలికేందుకు, దేశంలో తెలంగాణను విలీనం చేసేందుకు 1948 ఆగస్టు 10న పటేల్ సంకల్పించారు. సెప్టెంబరు 17 నాటికి ఆ లక్ష్యం నెరవేరింది. పోలీస్ చర్య ద్వారా తెలంగాణతోపాటు కల్యాణ కర్ణాటక, మరఠ్వాడా ప్రాంతాలను దేశంలో విలీనం చేశారు. భారత సైన్యం 'ఆపరేషన్ పోలో' ప్రారంభించిన తర్వాత ఒక్క రక్తం చుక్క కూడా నేల చిందకుండానే నిజాంను లొంగదీసుకుని తెలంగాణను దేశంలో విలీనం చేశారు. పటేల్, కేఎం మున్షీ సంయుక్తంగా ఈ బృహత్ కార్యక్రమం నిర్వహించారు. అమరులైన స్వాతంత్ర్య సమరయోధులు ఆకాంక్షించిన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా పనిచేద్దాం. 75 ఏళ్ల వరకు దేశంలోని ఏ ప్రభుత్వం కూడా తెలంగాణ స్వాతంత్ర్య పోరాటానికి సరైన గౌరవం, గుర్తింపు ఇవ్వలేదు. మన పెద్దల పోరాటాన్ని స్మరించుకోవడం, స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న రాష్ట్రాన్ని నిర్మించుకోవడమే కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల లక్ష్యం. స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది'' అని అమిత్షా అన్నారు.

# మన సమైక్యతే మనకు బలం

(మొదటిపేజీ తరువాయి)

షోయబుల్లాఖాన్ నుంచి సురవరం ప్రతాపరెడ్డి దాకా.. స్వామి రామానందతీర్థ నుంచి జమలాపురం కేశవరావు దాకా.. బండి యాదగిరి నుంచి సుద్దాల హనుమంతు, కాళోజీ, దాశరథి దాకా.. ఎందరెందరో వీరయోధులు, త్యాగధనులు, చిరస్మరణీయులైన వారందరికీ నేటి జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా వినమ్రంగా నివాళులర్పిస్తున్నా. మహాత్మాగాంధీ నెలకొల్పిన సామరస్య విలువలు, భారత తొలి ప్రధాని నెహ్రూ దార్శనికత, మొదటి హోంమంత్రి పటేల్ చాకచక్యం, మరెందరో నేతల అవిరళ కృషి వల్ల దేశం ఏకీకృతమైంది. 1948 నుంచి 1956 వరకూ హైదరాబాద్ రాష్ట్రంగా వెలుగొందింది. 1956లో జరిగిన రాష్ట్రాల పునర్విభజనలో భాగంగా.. తెలంగాణ ప్రాంత ప్రజల మనోభీష్టానికి విరుద్ధంగా తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుచేయడం.. దాని దుష్పరిణామాలు మనందరికీ తెలిసినవే. అందుకే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ బావుటా ఎగురవేసి విజయాన్ని సాధించాం. స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే గురుతర బాధ్యతను సైతం మీరు నా భుజస్కంధాలపైనే మోపారు. ప్రజల ఆజ్ఞను శిరసావహించి పునర్నిర్మాణ కార్యాన్ని సైతం నిబద్ధతతో నిర్వహిస్తున్నా.



2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం సాకారమైన నాటి నుంచి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యావద్దేశానికి ఆదర్శంగా నిలిచాయి.

# మాది కిట్లు.. వారివి తిట్లు

**తిన్నరేవు తలవాలె**

**ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి**

**వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

సిద్దిపేట, సెప్టెంబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి: ప్రతిక్షణం ఏం చేస్తే పేదల బతుకులు మారుతాయో అందుకు అవసరమైన సంక్షేమ పథకాలను మేము కిట్ల రూపంలో ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు మాత్రం కేసీఆర్‌ను తిట్టడంలో పోటీ పడుతున్నాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దామని, మరోమారు మీ ఆశీస్సులు, ప్రేమ ఉంటే నిరుపేదల బతుకుల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని వేరువేరు ఫంక్షన్ హాళ్లలో 800 మంది లబ్దిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లు, 550 మందికి ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఒకనాడు ఇంటిని నిర్మించుకునేందుకు ఆయా ప్రభుత్వాలు ఇచ్చిన పైసలు వచ్చిపోయే రవాణా ఖర్చులు, పైరవీకారులకు పర్సంటేజీలు, అధికారుల లంచాలకే సరిపోయాయని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం సొంత జాగా ఉంటే చాలు ఇంటిని నిర్మించుకునే లబ్ధిదారునికి రూ.3లక్షల మొత్తాన్ని మహిళల అకౌంట్లలో గృహలక్ష్మి పేరుతో రూ.3లక్షలు వేస్తున్నామన్నారు. ఇల్లు చిన్నదా, పెద్దదా ఎలాంటి అభ్యంతరమూ లేదని, సొంత స్థలం ఉండి స్లాబ్ వేసుకునే ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి వర్తిస్తుందన్నారు. కుటుంబాలను కాపాడే బాధ్యత మహిళలకే ఎక్కువ ఉంటుందని, అందుకే ప్రతి పథకం మహిళా పేరుతోనే ప్రవేశపెడుతూ వారిఅకౌంట్లలోనే డబ్బులు వేస్తున్నామన్నారు. ప్రొసీడిగింగ్‌లు తీసుకున్న వారు వెను వెంటనే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, రెండు నెలల్లో ఇంటి నిర్మాణాలు మొదలు పెట్టకుంటే మరొకరికి బదలాయిస్తామన్నారు. ఒకనాడు కరువుతో అల్లాడి మంచినీళ్లు లేని పాలమూరు నేడు కృష్ణా జలాలతో నిండుగా పారుతుంటే ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తుంటే ప్రతిపక్షాల, ముఖ్యంగా కాంగ్రెసోళ్ల కళ్లలో నీళ్లొస్తున్నాయన్నారు. వాళ్ల ప్రభుత్వంలో ఉన్ననాళ్లు ఏ ఒక్క పని చేయలేదు, బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రాజెక్టుల నిర్మాణం కోసం తాము ప్రయ త్నిస్తుంటే ప్రాజెక్టులకు అడ్డం పడడం, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేస్తూ ప్రాజెక్టులను అడ్డుకునే పని చేస్తున్నారన్నారు. ప్రజలంతా విజ్ఞులని, నోబెల్ పనులు చేస్తున్న వారిని గుర్తుంచుకుంటారే తప్ప గ్లోబల్ ప్రచారం చేసే వారిని ఎన్నటికీ పట్టించుకోరన్నారు. ఒకనాడు రూ.200లున్న పెన్షన్ నేడు రూ.2016కు పెంచామని, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్దే నేడు రూ.2016 ఆసరా పింఛన్ అన్నారు. రాష్ట్రంలో మొత్తంగా 43లక్షల మంది ఆసరా పింఛన్ లబ్ధి దారులున్నారని, వారికోసం ప్రతినెల వేయి కోట్లను కేటాయిస్తున్నా మన్నారు. తెలంగాణలో ఇస్తున్న పెన్షన్ మొత్తం ఏ రాష్ట్రంలో కూడా లేని, బీడి కార్మికులకు, టేకేదార్లకు, ప్యాకర్లకు, నేత, గీత, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు కూడా పెన్షన్‌లు అందిస్తున్నామని, అర్హులై ఉండి ఏ ఒక్కరికి పెన్షన్ రాలేదని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతామన్నారు.

**లింగారెడ్డిపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలు**

సిద్దిపేట పట్టణం మొదటటి వార్డు లింగారెడ్డిపల్లిలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పాల్గొన్నారు. పద్మశాలి, ఎస్సీ కమిటీ హాళ్ల ప్రారంభోత్సవం, కుమ్మరి, కమ్మరి విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాళ్ల శంకుస్తాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగారెడ్డిపల్లె రోడ్డును భవిష్యత్ అవసరాల దృష్ట్యా రూ.60కోట్లతో నాలుగు వరుసల రోడ్డు నిర్మిస్తున్నామని, రేణుకా ఎల్లమ్మ దేవాలయం నుండి మెట్టుబండల వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగు వరుసల రోడ్డు నిర్మాణంతో భూమి విలువ అమాంతం పెరుగుతోందని, ఇప్పటికే లింగారెడ్డిపల్లిపై ప్రత్యేక దృష్టితో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామన్నారు. సిద్దిపేట నలు దిక్కులా నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం చేసుకున్నామని, కాళేశ్వరం నీళ్లతో నేడు కూలీ దొరకని స్థాయి నుండి నేడు కూలోళ్లు దొరకనిస్థాయికి చేరుకున్నామన్నారు. ఆయా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం లింగారెడ్డిపల్లికి వచ్చిన హరీష్‌రావుకు రాబోయే ఎన్నికల్లో అండగా ఉంటామంటూ పలు కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మాణాన్ని అందజేశాయి.

**మట్టి గణపతే మహా గణపతి**

అన్ని విఘ్నాలను తొలగించే అధిపతి గణపతి అని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో వరుసగా తొమ్మిదవ ఏట మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తూ అన్నదాన సేవా సమితి ప్రతినిధులు ధార్మికతను చాటుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతుండడం అభినందనీయమన్నారు. అమర్‌నాథ్ సన్నిధిలో దక్షిణాది వంటకాలు అందిస్తూ సేవను చాటుకుంటున్నారన్నారు. భగవంతుడు ఎంత పెట్టి పూజించామన్నది ముఖ్యం కాదని, రంగురంగులు అసలే కాదని, మంచి మనసుతో పూజించడమే ముఖ్యమన్నారు. పండుగలను అంగరంగ వైభవంగా జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు.



# దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీదే విజయం

- తొగుట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి
- తుక్కుగూడ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



తొగుట, సెప్టెంబర్ 17. మనం న్యూస్: రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే విజయమని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు పాల్గొనే తుక్కుగూడలో జరిగే విజయభేరీ సభకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి ప్రజలను మోసం చేసిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నిరుపేదలకు డబుల్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతితోపాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి నేడు రూ.3 లక్షలు ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షలరైతు రుణమాఫీ చేస్తామని, మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు. సభకు తెలిరి వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్‌రెడ్డి, బూస నిరంజన్‌రెడ్డి, కొంగరి నర్సింలు,సిద్ధి శ్రీనాకర్ రెడ్డి, అనిల్, లింగాల కృష్ణ, ఉప్పలయ్య, బట్రెంకల స్వామి, బషీరుద్దీన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో మమేకం కావాలి

- బీజేపి నుండి బిఆర్ఎస్‌లోకి
- మంత్రి సమక్షంలో చేరికలు



సిద్దిపేట, సెప్టెంబర్ 17. మనం న్యూస్ ప్రతినిధి: మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య అగాధాన్ని సృష్టించవద్దని, ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారంనాడు భారతీయ జనతా పార్టీకి చెందిన పట్టణ ఉపాధ్యక్షులు యాదగిరి, బూత్ అధ్యక్షులు కార్తీక్‌లతో పాటు మరో 50 మంది బిఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ మంత్రి హరీష్‌రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల తెలంగాణ పాలన దేశానికే మోడల్‌గా నిలిచిందని, ప్రతి ఒక్కరు తెలంగాణలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులను కోరుకుంటున్నారన్నారు. బీజేపి గ్లోబల్స్ ప్రచారం మాయలో పడొద్దని, యువత యువత అసలు విషయం తెలుసుకొని అభివృద్ధిలో మమేకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, దరిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- తొగుట ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 17. మనం న్యూస్: నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తొగుట ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి తెలిపారు. కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన ఆకారం లింగయ్య కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తొగుట ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మాజీ వార్డు మెంబర్ ఆకారం ముత్తయ్య తండ్రి మరణించడం చాలా బాధాకరమని, ఆయన మరణం వారి కుటుంబానికి తీరని లోటని, ప్రస్తుతం కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తక్షణ అవసరం నిమిత్తం 50 కిలోల బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజల కష్టాల పట్ల చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం సేవా భావం కలిగి ఉంటారన్నారు. నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు,యూత్‌కమిటీసభ్యులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రథమ పూజిత 'శుభం గణేషం'

- చిత్రాన్ని ఆవిష్కరించిన చిత్రకారులు రుస్తుం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 17. మనం న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో 'శుభం గణేషం' చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగలు సంస్కృతి సాంప్రదాయాలను కళావంతం చేస్తాయన్నారు. విఘ్నేశ్వరుని పూజించి విఘ్నాలు తొలగించుకొని శుభాకార్యాలు ప్రారంభిస్తారని, సహృదయంతో నమ్ముకున్న భక్తులకు వినాయక చవితి అష్టైశ్వర్యాలు ప్రసాదిస్తాడన్నారు. ప్రగాఢ విశ్వాసం, ఆధ్యాత్మిక భక్తి, ఐక్యతను పెంపొందించి మానవ సంబంధాలను, సహజీవనాన్ని బలోపేతం చేస్తుందన్నారు. నిస్సహాయులకు, దీనులకు సమస్త మానవాళికి ప్రపంచ నలుమూలల శాంతి సౌభాగ్యాలు సుఖ సంతోషాలు, ఐకమత్యంగా కలిసిమెలిసి జీవించే మనో ధైర్యాన్ని ఆధ్యాత్మికతం అంతర్భాగ స్ఫూర్తిని అందిస్తుందన్నారు. వినాయక చవితితో సబ్బండ వర్గాల బతుకుల్లో ఆనందాలు వెల్లివిరియాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షులు జులేఖా రుస్తుం, నైరుప్య చిత్రకారుడు నయీం రుస్తుం, రుబీనా రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రైట్, మహ్మద్ సాదిక్, ఎండి. రహీమ్ పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



చేర్యాల, సెప్టెంబర్ 17. మనం న్యూస్: చేర్యాల పట్టణ కేంద్రంలో శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో పట్టణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆదివారం ఆలయంలో విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. భారీ సంఖ్యలో విశ్వకర్మలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు నారాయణ చారి, ఆర్ గురుమూర్తి, కాసుల రమేష్, పి. శ్రీహరి, పి. కుమార్, కార్యదర్శి నర్సింలు, కోశాధికారి కాసుల చిన్న శ్రీనివాస్, ఆర్. పరిపూర్ణం, ఎం. మల్లేశం, కె. భరత్, కృష్ణమూర్తి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తులకు మహర్దశ

- బీజేపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి



సిద్దిపేట, సెప్టెంబర్ 17. మనం న్యూస్ ప్రతినిధి: విశ్వకర్మ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో చేతివృత్తుల వారికి మహర్ధశ రానుందని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ విశ్వకర్మ యువజన పథకం ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతగా ఆదివారం సిద్దిపేటలో విశ్వకర్మలు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకంతో విశ్వబ్రాహ్మణులు తదితర కులవృత్తుల వారికి రూ. 2 లక్షల వరకు రుణం ఇవ్వనుందని, గరిష్టంగా 5 శాతం వడ్డీతో ఈ రుణాన్ని అందించనుందని తెలిపారు. చేతివృత్తుల వారికి రోజుకు రూ.500 ఉపకార వేతనంతోపాటు శిక్షణ ఇచ్చిన తర్వాత పరికరాల కొనుగోలుకు రూ. 15 వేల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, చేతివృత్తుల కార్మిక సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో పత్రి శ్రీనివాస్ యాదవ్, రాపెల్లి శ్రీనివాస్, విశ్వకర్మలు వడ్ల యాదగిరి చారి, సాయన్నగారి కిషన్‌చారి, పానుగంటి స్వామిచారి, బండోజు నరేష్ చారి, కొత్తపల్లి వెంకటేశం చారి, మల్యాల కృష్ణయ్యచారితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సమాన హక్కులకై పోరాడిన వ్యక్తి అంబేద్కర్

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన




తొగుట, సెప్టెంబర్ 17. మనం న్యూస్: మహిళలకు సమాన హక్కుల సాధనకు మంత్రి పదవి త్యాగం చేసిన గొప్ప వ్యక్తి డా. బిఆర్. అంబేద్కర్ అని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన కొనియాడారు. దళిత బహుజన ఫ్రంట్, రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్ర ఎనిమిదవ రోజున ఆదివారం తొగుట మండలం లింగంపేట, తొగుట, చందాపూర్, వెంకట్రావుపేటలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల వ్యవస్థ మూలంగా హక్కులు లేకుండా బానిసలుగా జీవించే మహిళలు సమాన హక్కుల సాధనకు హిందుకోడ్ బిల్లును పార్లమెంట్‌లో పెట్టకుండా నెహ్రూ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ తన కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన యోధుడు డా. బిఆ.ర్. అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం తొగుట అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ పాదయాత్రలో నాయకులు డాక్టర్ కుమార్, పి. శంకర్, దాసరి ఏగొండ స్వామి, బ్యాగరి వేణు, సురేందర్ సింగ్, సిద్ధార్థ గౌతమ్, దుబాషి సంజీవ్, యాదగిరి, ప్రశాంత్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బలమైన నాయకుడి సారథ్యంలోనే దేశ పురోగతి

- ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 17. మనం న్యూస్: బలమైన నాయకుడి సారథ్యంలోనే దేశం పురోగతి సాధిస్తుందని బీజేపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రధాని మోదీ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బీజేపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ఎరడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 2 వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని బీజేపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, విభీషణ్‌రెడ్డి, చెంది సత్యనారాయణ, గోనె మార్కండేయులు, మంజుల రెడ్డి, అరుణరెడ్డి, సుగుణ, భోగి శ్రీనివాస్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై పోరాడే పార్టీ సిపిఐ

- సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 17. మనం న్యూస్: ప్రజలు, రైతాంగ సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటాలు చేసేది సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఆదివారం 75వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సమస్యలపై పోరాడే పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజల బతుకుల్లో వెలుగులు నింపుతానన్న సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు మరిచి గాలి మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యలపై కార్యాచరణ రూపొందించుకొని మరిన్ని పోరాటాలకు సిపిఐ పార్టీ సిద్ధం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్, పట్టణ కార్యర్శి బన్సీలాల్, పట్టణ నాయకులు పిట్ల మల్లేశం, బిక్షపతి, మిట్టపల్లి సుధాకర్, ఐలయ్య, రాజు, బెక్కంటి సంపత్ పాల్గొన్నారు.

## కాన్గల్‌లో శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



తొగుట, సెప్టెంబర్ 17. మనం న్యూస్: శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల మహోత్సవాన్ని తొగుట మండలం కాన్గల్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ కుల సంఘ సభ్యులతో గ్రామ ప్రజాప్రతినిధులతో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ సేవలు ప్రశంసనీయమని ఆయన గొప్పతనాన్ని కొనియాడుతూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ సభ్యులు సత్యంచారి, నరసింహచారి, బాబు చారి, శ్రీధర్ చారి, వీరాచారి, వెంకట్‌చారి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సి. హెచ్. శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ప్రెసిడెంట్ స్వామి యాదవ్, ఎస్ఎంసి ఛైర్మన్ కనకయ్య, ఉప సర్పంచ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

- గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- రైతుబంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు
- జాగతి బలోపేతం కోసం కృషి చేయాలి
- భారత జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి



మల్హర్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించడం కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త, నాయకులు సమన్వయంతో పనిచేసి మంథని నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగిరేయాలని రైతుబంధు సమన్వయ సమితి మండలాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొయ్యూరులో భారత జాగతి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని నియమించారు. భారత జాగతి మండల అధ్యక్షులుగా గిట్ల మల్లారెడ్డి ఎన్నికవ్వగా, బీజేవైఎఫ్ మండల అధ్యక్షులు మేకల సంజు యాదవ్, బీజేఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పులుగంటి ప్రణీత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, భారత జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి మాట్లాడుతూ జాగతి బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కషిచేయాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించి ముందుతరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలలో చైతన్యం కల్పించాలని, ఈ ప్రాంత అభివద్ధి పుట్ట మధు గెలుపుతోనే సాధ్యం అన్నారు. రాబోయే ఎన్నికలలో పుట్ట మధు గెలుపే లక్ష్యంగా జాగతి సైనికులల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజొద్దీన్, కో ఆప్షన్ ఆయూబ్ ఖాన్, బీఆర్ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు పంతకానీ చంద్రకళ, జాగతి నాయకులు వెన్నంపల్లి మహేష్, ఎలుబాక సుజాత, జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్, నాయకులు నర్సయ్య, రాజమణి, రామన్న, రఘువరన్, తుండ్ల గణేష్, సందీప్ గౌడ్, బద్దేల వంశీ, సాయికుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన జానపద మహోత్సవాలు

- కళాకారుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు జానపద మెత్సవాలు
- ఆకట్టుకున్న పూర్వ జానపద కళలు

పర్వతగిరి, సెప్టెంబర్ 17, మనం న్యూస్: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ కళలకు ప్రాధాన్యం పెరుగడంతోపాటు కళాకారుల్లో ఆత్మ విశ్వాసం పెరిగింది. జానపదం, నత్యం, సంగీతం, యక్షగానం, బుర్రకథ, హరికథ, రంగస్థల నాటకాలు ఇలా అన్ని కళారూపాలకు సర్కారు ప్రాధాన్యమిస్తున్నదని కళాకారులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఎంపీపీ లునవత్ కమల పంతులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పర్వతగిరి మండల కేంద్రము లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్) ఆధ్వర్యంలో జానపద మెత్సవాలు 2023 ఘనంగా నిర్వహించారు. పర్వతగిరి పట్టణ ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. జానపద మెత్సవాలు 2023 లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, స్థానిక ఎంపిటిసి మాడుగుల రాజు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నాం. ప్రత్యేక రాష్ట్రం వచ్చాకే సీఎం కేసీఆర్ పాలనలో కళాకారులకు గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమైన కళాకారుల పేరిట అవార్డులు అందజేసి రాష్ట్రంలోని కళాకారులని గుర్తింపునివ్వడమే కాదు వారిని సన్మానించి ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాడుగుల రాజు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కళాకారుల పాత్ర కీలకమైనది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సాంస్కృతిక కళాకారులకు గుర్తింపును ఉపాధిని కల్పించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రక నిర్ణయాన్ని తీసుకున్నారని అందులో భాగంగా 550 మంది కళాకారులతో తెలంగాణ సాంస్కృతిక సారథిని 2014 సెప్టెంబర్ 30న ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన 550 మంది కళాకారులకు ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని పేర్కొన్నారు. ఇందులో పనిచేసే కళాకారులకు ప్రభుత్వ ఖజానా ద్వారా జీతాలు అందజేయ బడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్) మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక పనితో ఒత్తిడికి లోనయ్యే ప్రజలు, పుస్తకాలతో కుస్తీ పడే చిన్నారులు సెలవు రోజుల్లో వినోదాన్ని కోరుకుంటారు. ఇలాంటి అంశాలను దష్టిలో పెట్టుకొని కళాకారుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు జానపద మెత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అందుకు తెలంగాణా ప్రభుత్వం భాష సంస్కతిక శాఖ, భాషా సాంస్కతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికష్ణ సహకారం అందించడం సంతోషదాయకమన్నారు. ఈ ఉత్సవాలకు శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నత్య, ఒగ్గు డోలు ,కోలాటం, యక్ష గానం కళాకారులు హాజరై వారి కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం కళాకారులు సాంస్కతికప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునావత్ కమల పంతులు, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, ఇస్లావత్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్, పర్వతగిరి ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, మాజీ జెడ్పిటిసి లూనావత్ పంతులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టడం పెద్దరికం అనుకుంటున్నావా! పెద్ది

- ప్రశ్నించినందుకే టాస్క్‌ఫోర్స్ అధికారులచే చిత్రహింసలా! పెద్ది
- నీ రాజకీయ పతనం మొదలైంది
- నర్సంపేట బహుజన పార్టీ ఇంచార్జ్ గుండాల మదన్ కుమార్





చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని, దళితులకు జరుగుతున్న దోపిడిని, రైతుల ఇన్పుట్ సబ్సిడీలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించినందుకే ఉద్యమకారుడైన తొగరు చెన్నారెడ్డిని ఎంపీపీ బాదావత్ విజేందర్ ని అక్రమ కేసులు పెట్టి టాస్క్ ఫోర్స్ అధికారులచే చిత్రహింసలు పెట్టించడం పెద్దరికం అనుకుంటున్నావా! ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. నిన్ను రాజకీయంగా ఆదుకున్న కుటుంబానికే అన్యాయం చేయడం తగునా? నీ రాజకీయ పతనం మొదలైంది గుర్తుంచుకో అంటూ నర్సంపేట బహుజన పార్టీ ఇంచార్జ్ గుండాల మదన్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో తొగరు చెన్నారెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట నష్ట పరిహారం విషయంలో భూమిలేని వారికి టిఆర్ఎస్ నాయకులకే వేల రూపాయలు చెక్కులు పంపిణీ చేస్తూ భూమి ఉండి నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తుంటే ప్రశ్నించినందుకు ఒక ఉద్యమకారుడైన తొగరు చెన్నారెడ్డిని ఎంపీపీ బాదావత్ విజేందర్ ని అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఒక దళిత బంధువును ఐదుగురికి ఎలా పంచుతావు అని అడిగినందుకా ఇన్పుట్ సబ్సిడీలో 80 శాతం ఉచితం అంటూ రైతులను మోసం చేయడానికి ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టించి తొగరు చెన్నారెడ్డి తల్లిని రాత్రి 12 గంటల వరకు హన్మకొండ పోలీస్ స్టేషన్లో పడిగాపులు కాయించి మనోవేదనకు గురి చేయడం ఒక గిరిజనుడు విద్యావంతుడైన వ్యక్తి ప్రజాసేవలో ముందుండి పనిచేస్తే ఆ వ్యక్తిపై కక్షపూరిత చర్యలు చేస్తూ ఎంపీపీ పదవిని సైతం తీయించాలని చూస్తే కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్న సందర్భంగా తనకు ఎదురు చెప్పే వాళ్లే లేకుండా ఉండేందుకే స్థానిక పోలీసులను కాకుండా టాస్క్ ఫోర్స్ అధికారులచే చిత్రహింసలు పెట్టించడం హేయమైన చర్య అన్నారు. దళిత బంధు లాంటి పథకాలు నలుగురికే కాకుండా పదిమందికి ఇప్పించే పదవిలో ఉన్న ఎంపీపీని ఫోర్జరీ కేసు పెట్టించడం అవివేకం అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం గతంలో పెట్టిన కేసును క్లోజ్ చేసిన తర్వాత మళ్లీ ఓపెన్ చేయడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి మీకు వీరాభిమానులపై ఎఫ్ఐఆర్ లు పెట్టించి పైశాచికఆనందం పొందుతుంటే నీ అనుచరులు చూస్తున్నారు వారికి కూడా ఇదే గతి పడుతుందని చెప్పకనే చెబుతున్నావు తొగరు చెన్నారెడ్డి ఎంపీపీ బాదావత్ విజేందర్ లు బెయిల్‌పై విడుదలైన తర్వాత కేసు వివరాలు పూర్తిగా విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధిత కుటుంబాలను మనోధైర్యంతో ఉండాలని మీకు అండగా బహుజన సమాజ్ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తొగరు విజయ, బాధావత్ విజయ, మాజీ సైనికుడు చింత క్రింది శివకష్ణ, మంద శంకర్ ,వంగపండ్ల రాజు, యాట శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య మెడికల్ శిబిరం



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్, హన్మకొండ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఆనంద ఆశ్రయ ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వద్ధులకు సేవలందించాలనే లక్ష్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో హన్మకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, జనరల్ సర్జన్ అజరా హాస్పిటల్ డాక్టర్ కె. కశ్యప్, ఐఎమ్ఎ ప్రెసిడెంట్ డా.వి రాకేష్, ఐఎమ్ఎ సెక్రటరీ డా.టి సనత్ కుమార్, డా.ఎ జ్యోష్ణ, రెడ్ క్రాస్ డాక్టర్. టి మదన్ మోహన్ రావు, ఆనంద ఆశ్రయ మేనేజింగ్ ట్రస్టీ ఈటల సమ్మయ్య, గ్రామస్తులు, ప్రభాకర్, సంధ్య, రెడ్ క్రాస్ సిబ్బంది, వద్దులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభ



నర్మెట్ట, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : జాతీయ ఉపాధి హామీ పథకం 14 వ సామాజిక తనిఖీ ఆదివారం సర్పంచ్ ఆమెడ పూ కమలాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ తనిఖీ బందం ఎస్ఆర్పి మహేందర్ డిఆర్పి నికిషా పాల్గొని సామాజిక తనిఖీలో గుర్తించిన పనుల నివేదికను చదివి వినిపించడం జరిగింది. పని జరిగిన ప్రదేశాలలో బోర్డు ఏర్పాటు చేయవలసి ఉండగా ఆ ప్రాంతంలో బోర్డును ఏర్పాటు చేయనట్లుగా సామాజిక తనిఖీ బందం గుర్తించారు. అదేవిధంగా పే ఆర్డర్ లేకుండా డబ్బులు చెల్లించినట్లు బందం గుర్తించారు. పనిచేసిన కూలీలకు పేస్లిప్పులు ఇవ్వడం లేదని సామాజిక తనిఖీ బందం గుర్తించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 34,447 మొక్కలు నాట గా 885 ఎండిపోయినట్లు సామాజిగతానికి బందం గుర్తించారు. కొలతల పుస్తకములో కూలీల సంతకాలు లేకుండానే పేమెంట్ చేసినట్లు తనిఖీ బందం గుర్తించారు. మాస్టర్లో పదిమంది కూలీలు హాజరు కాగా 12 మంది హాజరైనట్లుగా మాస్టర్లు నమోదు చేసినట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమాదేవి ఎంపీటీసీ కళ్యాణం మురళి పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ టిఏ బాబు వార్డు సభ్యులు ముఖ్యర మహేందర్, బాలకష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూల మొక్కను అందించి ఆశీర్వాదం పొందిన చాగంటి రమేష్



బాలసముద్రం, సెప్టెంబర్ 17, మనం న్యూస్: బాలసముద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు చాగంటి రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం రేవతి వినయ భాస్కర్‌ను కలిసి పూల మొక్కనందించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అలాగే జాగతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ భాస్కర్‌ని, చైర్మన్ సుందర్ రాజు ని కలవడం జరిగింది.

# తెలంగాణ విమోచన దినోత్సవం

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17, మనం న్యూస్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో భారతీయ జనతా పార్టీ హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రె మంత్రి అమిత్ షా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నందుకు వారికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు చెబుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణకి నీళ్లు, నిధులు, నియామకాలు ఎంత ముఖ్యమో తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం కూడా అంతే ముఖ్యమని చెప్పడం జరిగింది. ఉద్యమ సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ తుంగలో తొక్కి సెప్టెంబర్ 17న తెలంగాణలో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపక పోవడం నిజంగా సిగ్గుచేటు, కేవలం ఎంఐఎం పార్టీకి భయపడి మాత్రమే ముఖ్యమంత్రి తెలంగాణలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడం లేదని విమర్శించడం జరిగింది. రాబోయే ఎన్నికలలో గెలుపొంది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ఊసకోయిల ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శిలు శ్రీరామోజు శ్రీనివాస చారి, గోదల సంపత్, సదానందం, ఊసకోయిల కిషన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, సాయి తేజ ,పోడేటి బిక్షపతి, బొల్లంపల్లి శ్యామ్, కరుణాకర్, తాళ్లపల్లి సతీష్, మాధవి, రాజమ్మ, వేముల కుమారస్వామి, పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవం

- వీరుల త్యాగం తలయెత్తి ఎగిరిన వేళ
- నైజాం రజాకర్ల రాజ్యం కుప్పకూలిన వేళ
- బెజడి బీరప్ప జనగామ జిల్లా ఉపాధ్యక్షులు



బచ్చన్నపేట, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : బచ్చన్నపేట మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్పతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ఐక్యత, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్గం ఎంతో స్ఫూర్తినిస్తుంది అని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం కల్పించేందుకు పోలీస్ యాక్షన్ ప్రకటించి, నిజాం మెడలు వంచిన మహనీయులు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని అన్నారు. దఢమైన భారత్ ను నెలకొల్పడంలో వారి కషి మరువలేనిది అని తెలుపుతూ దశలవారీగా సాగిన తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రతి తెలంగాణ వీరుని స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈరోజు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, మండల సీనియర్ నాయకులు పెండం నాగేష్, దొంతుల చంద్రమౌళి, నరేందర్ రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల నాయకులు రామచంద్రం కొక్కలకొండ వెంకటేష్, సాయి, జంజాల సురేష్, రాము, గద్ద శ్రీకాంత్, రాజశేఖర్, అచ్చయ్య, కేసయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌టిపి నుంచి బీఆర్ఎస్‌లోకి

హన్మకొండ నక్కలగుట్ట, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గంలో ఆదివారం వైఎస్ఆర్‌టిపి పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ వైఎస్ఆర్‌టిపి పార్టీ అధ్యక్షులు ఎలగొండ అనిల్, నడికూడా మండలంలోని రాయపర్తి, నార్లాపూర్, నర్సక్కపల్లి, నడికూడా గ్రామాలకు చెందిన యువనాయకులు 30 మందికిపైగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి నాయకుడికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరినవారిలో మాట్ల సుధాకర్, శనిగరపు అభిలాష్, మనోజ్, మారపెల్లి ప్రశాంత్, మాట్ల వినయ్, జన్ను శివరాజ్, మాట్ల పవన్, కళాధర్, కోడెపాక దేవేందర్, దుప్పటి రమేష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిన్నా రామక్రిష్ణా రెడ్డి, జన్నారపు మహేష్, నడికూడా మండల ఎస్సిసెల్ కార్యదర్శి మాట్ల రాజేష్, కాకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి సిద్ధమైన మట్టి వినాయకులనే వాడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- ప్రకృతి సేవా సంస్థ చైర్మన్ ఆరేపల్లి రాజేంద్రప్రసాద్



కాజీపేట, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : ప్రకతి సిద్ధమైన మట్టి వినాయకులను వినాయక పండుగ సందర్భంగా అందరం వాడి పర్యావరణాన్ని కాపాడదామని ప్రకతి సేవా సంస్థ ఫౌండర్ కం చైర్మన్ ఆరెపల్లి రాజేంద్రప్రసాద్ అన్నారు. కాజీపేట ప్రశాంత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పకతి పర్యావరణం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ ధర్మ శాస్త్రానుసారం ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకతి సిద్ధమైన మట్టి గణపతి దేవునిని 21 వనమూలికలతో చెరువులు, నదులు, నీరు శుభ్రత కోసం పూజిద్దాం. మంచినీటి చెరువులు, నదులు కాలుష్యం కాకుండా, చెరువులలో నివసించే జీవ రాసులకు ప్రాణహాని కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత కేవలం ప్రభుత్వం పైననే కాకుండా, ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి దేవుళ్ళను పూజిస్తే కాలుష్యం కాకుండా ఎంతో మేలు చేసిన వాళ్ళం అవుతామని, భావితరాలకు సురక్షితమైన వాతావరణాన్ని, ప్రస్తుతం జీవించే హక్కు ప్రతి ఒక్కరికి కల్పించాలని, పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి వెంకటస్వామి, కార్పొరేటర్ ఎలకంటి రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయసుధ, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రకతి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, ధర్మకర్తల మండలి



పరకాల, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : పరకాల పట్టణంలోని శైవ క్షేత్రంగా విరాజిలుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం పరకాలలో వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నటువంటి వినాయక ప్రతిష్ట పూజా కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా రావాలని ఆలయ చైర్మన్ గంద వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండల సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు ఆలయ ప్రాంగణంలో పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులచే అనునిత్యం నిర్వహించబడును అని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు. ఇట్టి కార్యక్రమంలో చైర్మెన్ గందె వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు ఏకు రఘుపతి, ఎర్రం రాజు, కందుకూరి శ్రీధర్, రావులకొలను ప్రసాద్, భక్తులు పోచు రాజు పాల్గొనడం జరిగినది.

## ఎమ్మెల్సీ కడియంను కలిసిన యాదవ సంఘం సభ్యులు



లింగాల ఘనపురం, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : మండలంలోని కళ్లెం గ్రామం యాదవ సంఘం కుల పెద్ద మనుషులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్సీ స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు కళ్లెం ఎంపిటిసి మార్పు కష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, చౌదరపల్లి విజయభాస్కర్, పుట్ట సిద్దులు, సోమనబోయిన మల్లేశం, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా స్కై గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఫ్రెషర్స్ డే వేడుకలు



హసన్‌పర్తి, సెప్టెంబర్ 17, మనం న్యూస్: విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలలను సకారం చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్కై గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మోర్రి కుమార్ యాదవ్ అన్నారు. శనివారం చింతగట్టు క్యాంపులో గల బిజిఆర్ రాక్ గార్డెన్‌లో స్కై జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి కళాశాల యజమాన్యం పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పాస్ అయిన తర్వాత ఇంటర్మీడియట్ కోర్సు చాలా కీలకమని తెలిపారు. ఈ ఇంటర్మీడియట్ లో విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరెడ్ల అంజనారెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల సౌమ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులు



బచ్చన్నపేట, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : ఆదివారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 జిల్లా స్థాయి అవార్డుల ఎంపికలో బచ్చన్నపేట మండలంలో 7 గ్రామాలు అవార్డులు గెలుచుకున్నాయి. అందులో బచ్చన్నపేట, ఇటుకాల పల్లి, నాగిరెడ్డి పల్లి, తమ్మడపల్లి, కట్కూర్, వీఎస్ ఆర్ నగర్ కొడవటూరులు కాగా ఈ అవార్డులను ఎర్రవెల్లి దయాకర్‌రావ్, పంచాయతి రాజ్, గ్రామీణాభివద్ధి మంత్రి, జనగామ శాసన సభ్యులు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు రాజయ్య, కలెక్టర్ శివ లింగయ్య చేతుల మీదుగా ఆ గ్రామాల సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి, నాగిరెడ్డి రజిత, తాతినేని భవాని, మేకల రజిత, ముషిని సునిత, కోనేరు స్వామి, గంగం సతీష్ రెడ్డి ఆయా గ్రామాల కార్యదర్శులు కలిసి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రఘురామ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి కార్యక్రమాల అమలు రాష్ట్ర గనులు భూగర్భ వనరుల శాఖ
- మంత్రి పట్నం మహేందర్ రెడ్డి
- వికారాబాద్‌లో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



వికారాబాద్, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గనులు భూగర్భంలో శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర సమాచారం పౌర సంబంధాలు మరియు గనులు భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ. తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై 76 సంవత్సరాలు పూర్తి అయినందున రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది అ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించడంలో భాగంగా రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సర ఫరా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపిణీ, ఉచితంగా చేపల పంపిణీ, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు, కంటి వెలుగు, దళిత బంధు, విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన భోజన లాంటి మహోత్తరమైన కార్యక్రమాలను అత్యంత విజయవంతంగా రాష్ట్రంలో అమలు చేయడం చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

### రైతుల సంక్షేమ నిమిత్తం రైతు బంధు ద్వారా

ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున రెండు లక్షల 46 వేల 285 మంది రైతులకు ఇప్పటివరకు 2 వేల 882 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా దురదృష్టవశాత్తు కుటుంబాన్ని పోషించే యజ



మాని మరణిస్తే రైతు బీమా పథకం కింద కుటుంబానికి ఆసరగా 5 లక్షల రూపాయల చొప్పున జిల్లాలో 4,640 మంది రైతులకు 232 కోట్ల రూపాయల బీమా పరిహారాన్ని అందించడం జరిగిందని మంత్రి సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు రుణభారం ఉండకూడదని సదుద్దేశంతో రుణము రుణమాఫీ పథకం ద్వారా 6493 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. రైతు సమస్యలను పరిష్కార మార్గం చర్చించేందుకు గాను శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు జిల్లాల 99 నిర్మాణం చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ పశువర్ధక రంగంలో గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదిగే దిశగా అదేవిధంగా మత్స్యకారులు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. మిషన్ కాకతీయ లో భాగంగా జిల్లాలోని 701 చెరువులకు గాను 662 చెరువులను 153 కోట్ల 95 లక్షల వ్యయంతో పూడిక తీత పనులు చేసి అభివృద్ధి పరచడం జరిగిందని మంత్రి అన్నారు.

### దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళిత బంధు పథకం ద్వారా కుటుంబానికి

రూ .10 లక్షలు అందించడంతోపాటు లబ్ధిదారులకు అనుకొని సంఘటన జరిగినప్పుడు అండగా నిలిచేందుకు రక్షణ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 30 వేల 278 మంది లబ్ధిదారులకు రూ .351 కోట్ల 22 లక్షలు అదేవిధంగా షాదీ ముబారక్ ద్వారా 6,676 మంది లబ్ధిదారులకు 77 కోట్ల 45 లక్షల ఆర్థిక సాయం అందించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

### వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి స్త్రీలు

ఇలా 10 వర్గాల చెందిన వారికి ఆసరా పథకం ద్వారా లక్ష 12 వేల 204 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 46 లక్షల 58 వేల విలువగల పింఛన్లు జిల్లాలో అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. విద్య, వైద్య రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించే దిశగా జిల్లాలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసుకొని నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని మంచి తెలిపారు. జిల్లాలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకొని



మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లో భాగంగా ఎన్నో వినూత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి , బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పార్కులు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు, పచ్చదనం కోసం నర్సరీల ఏర్పాట్లను ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్ళడం జరుగుతుందని ఆయన తెలిపారు

### జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో వీధి వ్యాపారుల జీవనోపాధికి

10 వేల రూపాయల చొప్పున రుణాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. అదేవిధంగా మునిసిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు వైకుంఠధామాలు, టాయిలెట్లు, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2022-23 సంవత్సరంలో రూ .58 కోట్ల 31 లక్షల వ్యయంతో 710 సీసీ రోడ్లను పూర్తి చేసుకోవడం జరిగిందని అలాగే 53 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టే 269 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ త్వరలో పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా వికారాబాద్ బాలికల జెడ్పి, సంగం లక్ష్మీబాయి బాలికల, బండి వెనుకచెర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులు సాంస్కృతిక కార్యక్రమాల పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపకలను అందజేశారు. అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా జిల్లా సమాఖ్య సభ్యులకు 247 స్వయం సహాయక సంఘాలకు 10 కోట్ల 50 లక్షలు రూపాయల చెక్కులను అదే విధంగాశ్రీనిధి ద్వారా జిల్లా సమాఖ్య సభ్యులకు 62 స్వయం సహాయక సంఘాలకు రూ.రెండు కోట్ల 30 లక్షలు చెక్కులను మంత్రి అందజేశారు. దివ్యాంగులకు సహాయ పరికరాలు అందజేయడం చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పి కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆనంద్, కొప్పుల మహేష్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా అదనం కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైశ్య గర్జన సభను విజయవంతం చేద్దాం

- కాచం సత్యనారాయణ గుప్త



ఎల్బీనగర్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): అక్టోబర్ ఒకటో తేదీన సరూర్నగర్ స్టేడియంలో పెద్ద ఎత్తున నిర్వహించే వైశ్య గర్జన సభను విజయవంతం చేద్దామని వైశ్య వికాస వేదిక అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. ఆర్కే పురం లోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన' వైశ్యుల ఆత్మగౌరవం- హక్కుల సాధన' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాచం సత్యనారాయణ గుప్త హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేరుకే అగ్రకులలా వారిగా బతుకుతున్నామని, చాలామంది పరిస్థితి దీనాతి దీనంగా ఉందన్నారు. వైశ్యుల బతుకులు మారాలంటే కార్పొరేషన్ ఒకటే సరైన మార్గం అన్నారు.తెలంగాణ రాష్ట్రం లోని పేద వైశ్యులను ఆదుకునేందుకు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిన అవశ్యకత ఉందని అన్నారు. అక్టోబర్ 1 రోజు సరూర్నగర్ స్టేడియంలో వైశ్య గర్జన సభకు అత్యధికంగా వైశ్యులు పాల్గొని వైశ్యుల సత్తా చూపడానికి ప్రతి ఒక్క వైశ్యులు వైశ్య గర్జనకు హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న సభకు వైశ్యులందరూ ముందుండాలని అన్నారు. పది డిమాండ్లతో కూడిన వైశ్య గర్జన సభ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్త, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నేషనల్ అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ, రామకృష్ణ మురిశెట్టి శ్రీనివాస్, నలపాటి బసంత్, జగిని రమేష్ గుప్తా, తోట రంగయ్య, వైశ్య వికాస వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన




ఎల్బీనగర్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, మారుతి టెక్నాలజీస్, ఎస్వీ ఇన్ఫోటెక్, తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం దిల్ సుఖ్ నగర్లోని ఎస్వీ ఇన్ఫోటెక్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. 50 మంది విద్యార్థులు, యువకులు రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్ సురేష్ గుప్తా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియతో ఎంతో మంది చిన్నారులు బాధపడుతున్నారని, వారికి సరైన సమయానికి రక్తం దొరక్క ఇబ్బంది పడుతున్నా రనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మారుతి టెక్నాలజీస్ డైరెక్టర్ కె.మారుతి, ఎస్వీ ఇన్ఫోటెక్ డైరెక్టర్ కమలాకర్ రాజు, రోటరీ సర్వీసెస్ డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## హైదరాబాద్ స్వతంత్రం కోసం ఎంతో మంది అమరులయ్యారు

- రాష్ట్ర అధ్యక్షులు రవీందర్



ఎల్బీనగర్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): రజాకార్ల దౌర్జన్యాల నుండి తెలంగాణ ప్రజలు ఊపిరి తీసుకుని 75 ఏళ్లు అవుతున్నది అని, హైదరాబాద్ స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది వీరులు అమరులయ్యారని తెలంగాణ రాష్ట్ర పవర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ అన్నారు. సెప్టెంబర్ 17 న విమోచన దినోత్సవ సందర్భంగా జండ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకారుల దౌర్జన్యాల గురించి అప్పటి భారత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాంత బిడ్డలు తీసుకువెళ్లిన విషయాలు, కొండా వెంకట రంగారెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, స్వామి రామానంద్ తీర్థ, చాకలి ఐలమ్మ ఇంకా మొదలవు వారు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడినారు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్, టిఎస్ఎస్‌పిడిసిఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, బిఎంఎస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): హైదరాబాద్ కమిటీ త్రైత సిద్ధాంతము ఇందు జ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చైతన్యపురిలోని ప్రభాత్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి విశిష్టతను తెలియజేస్తూ వీధుల్లో యాత్రను కొనసాగించారు. ఆ కమిటీ అధ్యక్షులు గిరి మాట్లాడుతూ 11 రోజులపాటు ఎంతో ఘనంగా ఈ వేడుకలు నిర్వహించామని తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాలు వేస్తూ వీధుల్లో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుమార్, సుందర్, తిరుమలేష్ ,మంజుల, శ్రీనివాస చారి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రెట్రో ఫిటెడ్ మోటరైజడ్ వెహికల్స్ పంపిణీ



వికారాబాద్, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి: జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆది వారం వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ వారి సహకారంతో దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనుల మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాంగులకు 6 రెట్రో ఫిటెడ్ మోటరైజడ్ వెహికల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ శాసనసభ్యులు మెతుకు ఆనంద్ గారు పరిగి శాసనసభ్యులు కొప్పుల మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలిత కుమారి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనుల మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుందని అందులో భాగంగానే ఈరోజు వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున 6 ద్విచక్ర వాహనాలు పంపిణీ చేశామని ఏ ఒక్క దివ్యాంగులు కూడా అధైర్య పడొద్దని వారికి ఎటువంటి సాయం కావాలన్నా తమను సంప్రదించవచ్చు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలిత కుమారి మాట్లాడుతూ మన వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులు, ప్రస్తుతం డిగ్రీ మరియు పీజీ చదువుతున్న దివ్యాంగులకు, సదరం సర్టిఫికెట్ వికలాంగత శాతం ఆధారంగా ఎవరైతే ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకున్న వాళ్లకు ఈరోజు శాఖ తరపున రాష్ట్ర మంత్రివర్యులు చేతుల మీదుగా 6 రెట్రో ఫిటెడ్ మోటరైజడ్ వెహికల్స్ పంపిణీ చెయ్యడం జరిగిందని ,అంతేకాకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున దివ్యాంగులకు వివిధ రకాలైన సహాయ ఉపకరణాలను, ఆర్థిక సహాయం మరియు మరియు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్స్ , వివాహ ప్రోత్సాహక నగదు పథకం మరియు మొదలైన సంక్షేమ ఫలాలను అందివ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది.

## పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో

- ఇక లక్షలాది ఎకరాలు సస్యశ్యామలం
- 12 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు
- హైద్రాబాద్ జంట నగరాలకు, 1226 గ్రామాలకు మంచినీరు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 7లక్షల ఎకరాలకు సాగు నీరు,
- 500 గ్రామాలకు తాగు నీరు వికారాబాద్ జిల్లాలోని 3.41 లక్షల ఎకరాలకు సాగు నీరు,
- తాగు నీరు అపర భగీరథుడు సీఎం కేసీఆర్
- అనంతగిరి బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో మంత్రి మహేందర్ రెడ్డి పూజలు





వికారాబాద్, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి: పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా త్వరలోనే ఉమ్మడి మహబూబ్ నగర్ -రంగారెడ్డి జిల్లాలోని లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న కృషి ఎంతో ఘనీయమైనదని, ఈ జిల్లాలోని బీడు భూములను సస్య శ్యామలం చేసేందుకు సీఎం కేసీఆర్ అపర భగీరథుడిగా కృషి చేస్తున్నారని సమాచార ప్రసార శాఖ, భూగర్భ గనుల శాఖా మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులరమేష్ తో కలిసి అనంతగిరిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయ0లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పుష్కరిణిలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ నుండి తెచ్చిన జలాలను కలిపారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ తో 12 లక్షల 50 వేల ఎకరాలకు సాగు నీటితో పాటు, హైద్రాబాద్ జంట నగరాలకు, 122 6 గ్రామాలకు మంచినీరు అందుతాయన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ని 7లక్షల ఎకరాలకు సాగు నీరు, 500 గ్రామాలకు తాగు నీరు వికారాబా ద్ జిల్లాలోని 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.సాగు నీరు, తాగు నీరు పట్ల సీఎం కేసీఆర్‌కి ఎంతో ముందు చూపు ఉందన్నా రు. కృష్ణమ్మ జలాలతో కరువు సీమ సాగునీటి గోస తీర్చేందుకు సీఎం కే సీఆర్ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ని ర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం దేశం దృష్టిని ఆకర్షి స్తుందని అన్నారు. వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో ఉమ్మడి మ హబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలలోని భూములను సస్యశ్యామలం చేసేం దుకు కృష్ణమ్మ బిరబిరా మళ్లిస్తున్న తెలంగాణ సర్కారు పనితీరుపై ప్రశంసల వర్షం కురుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ క మిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగు ళ్లపల్లి రమేష్ కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు





వికారాబాద్, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి: ఎన్నికల శంఖారావంలో భాగంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ ముఖ్య నేతలు సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్న ఇబ్రహీంపట్నం తుక్కుగూడ వద్ద ఆదివారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు వికారాబాద్ జిల్లా నుంచి కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం వికారాబాద్ జిల్లా కోడంగల్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. అలాగే వికారాబాద్, తాండూర్, పరిగి శాసనసభ స్థానాల నుంచి కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విజయభేరి సభకు తరలి వెళ్లారు. వికారాబాద్ జిల్లా కేంద్రం నుంచి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నేతృత్వంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సభకు తరలి వెళ్లారు. అలాగే వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్ళారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూర్, సెప్టెంబర్ 17 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం కందనెల్లి సమీపంలోని బ్రహ్మంగారి గుట్టపై, విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. మహాయజ్ఞంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ ప్రపంచానికి ఆదర్శమన్నారు. విశ్వకర్మలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్. వీఐ శ్రీనివాస్ చారి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణ రెడ్డి, పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గద్దె శ్రీనివాస్ చారి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర నాయకులు వెంకటేష్ చారి, సర్పంచ్ మోహన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ చారి, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ చారి, ఉపాధ్యక్షులు రవికుమార్ చారి, కోశాధికారి బాలకృష్ణ చారి, నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

- ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వరాష్ట్రం ఏర్పాటు
- సాయుధ రైతాంగ పోరాటానికి పునాది పడ్డ ఈ నేల మనది
- దేశానికే తలమానికంగా నిలిచిన పాలన
- సమఖ్య దినోత్సవ వేడుకల్లో: మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి: కులమతాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్న రాష్ట్రం తెలంగాణనే అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు ఆదివారం కలెక్టరేట్ అవరణంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవం సందర్భంగా చిరస్మరణీయులైన ఆనాటి ఆసువులు బాసిన వారందరు మహనీయులకు నివాళులు అర్పించారు. వారి పోరాట పటిమ నేటి యువతకు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్రం సువిశాల భారత దేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తనం చెందిందని అన్నారు. ఆనాడు అవలంభించిన అనేక వ్యూహాలు జరిపి పోరాటా







లు నేర్పిన త్యాగాలలో నేటి తెలంగాణ ప్రజలంతా భాగస్వామ్యులనేనని గంగా, జమున తెహజీబ్ నడుస్తుందని పేర్కొన్నారు. హక్కుల కోసం ఆదివాసీ యోధుడు కొమరంబీమ్ సాహసం, భూస్వాముల ఆగడాలను ఎదిరించిన దొడ్డి కొమురయ్య అమరత్వానికి, సర్దార్ జమలపూర్ కేశవరావు, వట్టికోట అల్వార్ స్వామి, తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, సురవరం ప్రతాప్‌రెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, ప్రజాకవి కాళోజీ, మరేందరో త్యాగనిరతులు అందించిన సేవలు మరువలేనివని కొనియడారు. సాధించిన స్వరాష్ట్రంలో అన్ని రంగాలలో ఘననీయ ప్రగతిని సాధించామని, ఇతర రాష్ట్రాలు నేడు తెలంగాణ వైపుకు చూస్తున్నారని, ప్రభుత్వం చేస్తున్న ప్రగతి ద్వారా ఎన్నో అవార్డులు రివార్డులు రాష్ట్రానికి అందుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి జిల్లాకు మెడికల్, మరెన్నో గురుకులాల కళాశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తు ఉత్తమ ఫలితాలను పొందుతున్నమని అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో విప్లమాత్మక మార్పులు తెచ్చామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత పాలకుల పాలనలో ఫ్లోరైడ్‌తో అనుభవించిన ఇబ్బందులు తొలిగిపోయాయని, త్రాగు, సాగునీటి సమస్యలు లేకుండా అన్నదాతలు సామాన్య ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పారిశ్రామిక రంగాలతో పాటు గృహాలకు న్యాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బాక్స్‌లను ప్రారంభించి, ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. దీంతో పాటు టిఎంఎల్ ఉపాధ్యాయులకు పిఆర్, డిఆర్‌డిఓ శాఖల సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. వికలాంగులు 8 మందికి ట్రై సైకిళ్లను పంపిణి చేశారు. లార్డ్ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి, కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల బాలల చే ఏర్పాటు చేసిన సంస్క ృతిక కార్యక్రమాలను అధికారులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా, వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ సిఈఓ సురేష్, పిడి కిరణ్, సిపిఓ వెంకటేశ్వర్లు, డీఈఓ ఆశోక్, డీఎస్పీ నాగభూషణం, జడ్పీటిసి జీడిబిక్షం, కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో: తెలంగాణ రాష్ట్ర సమైఖ్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి మార్కెట్ కార్యా యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాడు దోరలు, దేశ్‌ముఖ్‌ల, నిజాం నిరంకుశ పాలకు వ్యతిరేకం గా సామాన్య ప్రజానీకం ఎంతో ధైర్య సహసాలను చూపి దురంహారాన్ని అ ణిచిన వీరులను స్మరించుకుంటు వారి ఆత్మ బలిదానాలకు గుర్తుకు చేసు కుంటు, వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, పాలక వర్గ సభ్యులు బిఆర్ఎస్‌నాయకు లు సతీష్‌కూమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో: జాతీయ తెలంగాణ సమైఖ్యత దినోత్సవంలో భాగంగా ఆదివారం మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దిన్ జాతీయ జెండాను ఆవిష్కరించి గీతలా పన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. భూమి కోసం, భుక్తికో సం, విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నడిపిన పోరాటల ఫలితమే నాడు స్వతంత్ర్య భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం భాగమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, కమి షన్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఆసనాల పోటీలలో యశస్వినీకి మొదటిస్థానం



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: విజయవాడలోని దత్తక్రియ యోగా ఇంటర్‌నేషనల్ కేంద్రంలో ఈనెల 15,16తేదిలలో నిర్వహించిన అంతరాష్ట్ర యోగా ఆసన పోటీలలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కే. యశస్విని ప్రథమస్థానం పొందారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అనుష్టాన యోగా శిక్షణ కేంద్రం గురుజీ తమ్మర నర్సింహారెడ్డి సమక్షంలో శిక్షణ పొందిన యశస్వినీ సూర్యనమస్కారాలు, యోగా ఆసన పోటీలలో పాల్గొని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రథమస్థానం సాధించిన యశస్వినీ ని పట్టణ ప్రముఖులు, యోగా టీం సభ్యులు అభినందించారు. ఆదివారం విజయవాడలో శ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామి చేతుల మీదుగా షీల్డ్, ప్రసంసపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ తమ్మర నర్సింహారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, యోగా టీం సభ్యులు జానకిరాములు, నవీన్‌నాయక్, దామోదరచార్యులు, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు యరగాని రామస్వామికి నంది అవార్డు



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: సినీ దిగ్గజం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహిత డా. అక్కినేని నాగేశ్వర్‌రావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆర్‌కే కళా సాంస్కృతిక ఫౌండేషన్, తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో సీనియర్ కళాకారులను ఘనంగా సత్కరించి అవార్డులు అందజేశారు. హుజూర్‌నగర్ మండల పరిదిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు యరగాని రామస్వామి గౌడ్‌కు ఆర్‌కే కళ సాంస్కృతిక ఫౌండేషన్ చైర్మన్ డా. రంజిత్, సినీ ప్రముఖులు సముద్రాల వేణుగోపాల చారి, ఉపేందర్, నిషా ప్రనిషాల, నిరోషా, వసంతరాయలు, త్రినయన్‌గౌడ్ చేతుల మీదుగా నంది అవార్డును అందుకున్నారు. రామస్వామికి నంది అవార్డు రావాడం పట్ల హుజూర్‌నగర్ నియోజకవర్గ కళాకారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఓపెన్ ఐస్ సోసైటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: పట్టణంలోని వాసవి భవన్ అనుష్టాన యోగా శిక్షణ కేంద్రంలో ఆదివారం ఓపెన్ ఐస్ సోసైటి సభ్యులు సులువ శ్రీను, యోగా గురుజి తమ్మర నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రకృతికి చిహ్నమైన వినాయకుని జయంతి సందర్భంగా ప్రతిఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పాలరిస్ విగ్రహాలు కాకుండా మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సోసైటి సభ్యులు సులువ చంద్రశేఖర్, రేణుక, ఉమ, మమత, కృష్ణ, లక్ష్మణ్, జానకిరాములు, ఉపేందర్, రాంబాబు, వెంకన్న, జోజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: పట్టణంలోని లింగగిరి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం స్వామివారికి అభిషేకం, ధ్వజస్తంభ, యజ్ఞం, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం జరిగింది. ఈ కార్య క్రమంలో విశ్వబ్రహ్మణ సోదరులు, బీసీ సంఘం నాయకులు, దేవసానం అధ్యక్షులు తాళ్లూరి హనుమాచారి, గౌరవ అధ్యక్షులు చేపూరి నర్సింహచారి, శ్రీనివాస్, నవీన్, రాగి శ్రీనివాసచారి, బ్రహ్మాచారి, శ్రీనివాసచారి, వెంకటాచారి, నరేష్, శివదుర్గ, వెంకటాచారి, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళ అధ్యక్షురాలు గూడెపు దీపా,తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో. మండల కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ అన్నదాన సత్రం అధ్యక్షులు ఉద్దోజు సూర్యనారాయణ, నాగార్జునచారి, వెంకటాచారి, బ్రహ్మాచారి, కనకచారి, శ్రీనివాసచారి, సీతయ్య, లోకేంద్రచారి, సత్యనారాయణచారి, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ ర్యాలీ



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం పట్టణంలో టీడీపీ పార్టీనాయకులు నిరసన చేపట్టి ర్యాలీ నిర్వహించారు. రాజకీయాలలో అవినీతి మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని ప్రతిపక్షాల గొంతు నొక్కే ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బణాయించి అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్వాయి రమేష్, కందుల సురేష్, బెల్లంకొండ రామజోగి, నలమాద శ్రీనివాస్, కందుల వెంకటేశ్వర్లు, షేక్. అలీ, మంజునాథశ్రీను, యలక వెంకటేశ్వర్లు, రౌతు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రవికుమార్, హరిబాబు, సురేష్, అంజి సతీష్, వీరభద్రం, వెంకట్‌రాంనాయక్, జాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



తిరుమలగిరి, సెప్టెంబర్ 17, (మనం న్యూస్)ః రాష్ట్రీయ స్వ యం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ వి మోచన దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కార్యవాహ నాగరాజు నిజాం ని రంకుశ పాలన గురించి సర్దార్ వ ల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌పై సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీసు చ ర్య ఆపరేషన్ పోలో గురించి 565 సంస్థానాల విలీనాల గురించి బ్రిటిష్ వారి నిష్క్రమణ తరువాత జరి గిన పరిణామాలపై వివరించారు. ఈకార్యక్రమంలో వై. అశోక్, మూల వెంకట్‌రెడ్డి, సంతోష్, కొండ సోమయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ దివస్ ర్యాలీ



తిరుమలగిరి, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటి ఆధ్వర్యంలో కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపాలిటి చైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్ మాట్లాడుతూ మున్సిపాలిటి మీతో మేము సైతం ఉంటామని ఏసమస్య వచ్చినా తెలియజేయాలని చెప్పారు. స్వచ్ఛభారత్ దివస్ స్వచ్ఛత హై సేవ 2023 ఇండిన్ స్వచ్ఛ లీగ్ మరియు సఫాయి మిత్ర సురక్ష షివిర్ సెప్టెంబర్ 15నుండి అక్టోబర్ 02వరకు జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటిలోని ప్రజలు స్వచ్ఛత వైపు నడిపించాలని కోరారు. పట్టణంలోని మురికి కాలువలు, ఓపెన్ ప్లాట్స్ పబ్లిక్ ఏరియా, బస్టాండ్ ఏరియాలలో చేత్త సేకరణ చేస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమురగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి, మున్సిపాలిటి వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందనద్‌రెడ్డి, వార్డు కౌన్సలర్లు కుదురుపాక శ్రీలత, సంకేపల్లి జ్యోతి, గిలకత్తుల ప్రియలత, రిటైర్డ్ ఉపాధ్యాయులు బ్రాండ్ అంబాసిడర్ రహమాన్ అలీ, లైన్స్‌క్లబ్ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య,రామచంద్రయ్యగౌడ్, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాసోజు శంకరమ్మ, జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారిని విశ్వబ్రహ్మణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్, విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు బోగోజు నాగేంద్రచారి, రాగి అనిల్‌చారి, మోనాచారి, శ్రీనివాసచారి, వెంకన్నచారి, దొంతోజు నర్సయ్యచారి, బండోజు రాంమ్మూర్తి, బోగోజు శ్రవణ్‌చారి, లక్ష్మణ్‌చారి, గిరిచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభకు బయలుదేరిన నాయకులు



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: హైదారాబాద్‌లోని తుక్కుగుడ లో ఆదివారం నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభకు జిల్లా కేంద్రం నుండి సూమారు 10వేల చిలుకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలు దేరారు. ఇందులో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డికి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. వివిధ గ్రామల వార్డుల నుండి ఆ పార్టీ ముఖ్య నాయకులు జెండాను ఊపి వాహానాలలో బయలుదేరారు. సభకు వెళ్లినవారిలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, అంజద్, చకిలం రాజేశ్వర్‌రావు, పెద్దిరెడ్డి రాజా,శనగాని రాంబాబు, సాజిత్ ఖాన్, ఎడ్ల వీరమల్లు, వెలుగు వెంకన్న, షఫి ఉల్లా, వీరన్న నాయక్, వల్దాస్ దేవేందర్, ఫరూక్, పిల్లల రమేష్, స్వామి నాయడు, రమణరెడ్డి, నామ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: హైదారాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం హస్తం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆ పార్టీ విజయభేరీ సభకు మండల వ్యాప్తంగా సూమారు 50 వాహానాలలో వెయ్యిమంది నాయకులు, కార్యకర్తలు బయలుదేరివెళ్లారు.

## స్వర్ణకారుల యజ్ఞం మహోత్సవం



తిరుమలగిరి, సెప్టెంబర్ 17, మనం న్యూస్: పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో స్వర్ణకారుల సంఘం ఏర్పాటు చేసిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నధాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మినేని సతీష్, స్వర్ణకారుల సంఘం నాయకులు మల్లికార్జున చారి, మధు, సత్యనారాయణ చారి, ఈశ్వరచారి, చిట్టిబాబు, నాగాచారి, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ అందుకున్న దినేష్‌రెడ్డి



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: నేషనల్ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్(ఎన్ఐటి) కళాశాలలో 21వ కన్వెన్షన్‌లో ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల తుంగతుర్తి ఆవాస గ్రామ బండమీది గూడెం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, వ్యవసాయ చేస్తు ఇప్పటికి దానినే నమ్ముకుని జీవిస్తున్న కుటుంబానికి చెందిన సూదిరెడ్డి దినేష్ శనివారం రాత్రి గోల్డ్ మెడల్ సాధించినట్లు తాతయ్య నర్సిరెడ్డి, తండ్రి శేఖర్‌రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దినేష్ చిన్ననాటి నుండే చదువులో ఎంతో చురుకుగా ఉంటు ఇంటర్ మిడియేట్‌లో స్టేట్ ర్యాంక్ సాధించి, ఐఐటిలో సీటు వచ్చినప్పటికి తల్లిదండ్రులకు దూరంగా ఉండటం ఇష్టంలేక వరంగల్‌లోని ఎన్ఐటిలో బిటెక్ కమ్యూనికేషన్ సైన్స్ విభాగంలో చేరి 98 శబూతం మార్కులతో గోల్డ్ మెడల్ ను సాధించడం నేటి యువతకు స్పూర్తిదాయకమేకాక అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ. భవిష్యత్ లో సివిల్స్ సాధించి ప్రజా సేవ చేయడమే తన లక్ష్యం అని తెలిపారు.

## ముమ్మాటికి విద్రోహమే



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: తెలంగాణ ప్రజలకు చీకటి రోజు సెప్టెంబర్ 17అని పిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆవుల నాగరాజు, తెలంగాణ ఉద్యమ నాయకులు గుండాల సందీప్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం నందు పిడిఎస్‌ఎఫ్, తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నల్ల రంగు దుస్తులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సెప్టెంబర్ 17 1948 నిజాంతో కుమ్మక్కైన నెహ్రూ, పటేల్ ప్రభుత్వం హైదారాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం సాకుతో 50వేల సైన్యంతో ప్రజలపై దండయాత్ర జరిపి దాడి చేసిన రోజు ముమ్మాటికి విద్రోహమే అని, పోలీస్ చర్య పేరుతో సైన్యాల దాడి జరిగే నాటికి కమ్యూనిస్టుల సాయుధ పోరాట దాటికి నిజాం ప్రభుత్వం కుప్పకూలే పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మరికంటి హరిష్, రమేష్, పృథ్విరాజ్, గుణ, అంజద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0, స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో భాగంగా పిజిఎఫ్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు సద్దల చెరువు, సాయిబాబా దేవాలయంప్రాంతంలో ఆదివారం క్లినింగ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజులరెడ్డిలు మాట్లాడుతూ. చెత్త రహిత సమాజాన్ని సాధించడానికి యువత ముందుకు రావాలని, ప్రజలను చైతన్య పరిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి గణేష్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో అభివృద్ధి సుమాలు వికసిస్తున్నాయి

- అమరవీరుల కలలను సాకారం చేస్తూ సంక్షేమ కార్యక్రమాల అమలు
- మంత్రి గంగుల కమలాకర్
- కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సుమాలు వికసిస్తున్నాయని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అమరవీరులు కన్న కలలను సాకారం చేస్తూ కెసిఆర్ సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తోందని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి, సభలో మాట్లాడుతూ 76 ఏళ్ళ స్వతంత్ర భారతంలో తెలంగాణ 60 సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించిందన్నారు. నేడు స్వరాష్ట్రమై అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ, అనతికాలంలోనే దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా రూపుదాల్చిందన్నారు. తెలంగాణలో కుల వృత్తులు, చేతి వృత్తులతో పెనవేసుకుని వ్యవసాయంతో పాటు అనేక అను



బంధ వృత్తులను ఆశ్రయించి జీవనం సాగిస్తున్న ప్రజల జీవన గమనాన్ని, కాలానుగుణంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా సాగాలని, బతుకుదెరువుకు వలసలు వెళ్లాల్సిన దీనస్థితి తెలంగాణలో సమసిపోవాలనే ఉద్దేశ్యంతో వివిధ సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా ఒకప్పుడు కల్లోలిత ప్రాంతంగా పేరొంది, ఇక్కడ ఉద్యోగానికి బదిలీపై రావడాన్ని పనిష్మెంట్‌గా భావించే వారన్నారు. జిల్లాలో ఎక్కడచూసిన చెత్తకుండీలు, మురుగునీటికి సరైన కాలువలు లేక, దుర్వాసనలు ఓ వైపు, చెత్తచెదారం దుర్గంధం వెదజల్లే ప్రాంతాలతో, సరైన రోడ్డు మార్గం, పక్కనే మానేరు డ్యాం ఉన్న నీళ్లకోసం కోట్లాడే స్థితి ఉండేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కృషితో ఇప్పుడు పూర్తిగా జిల్లా రూపురేఖలే మారిపోయాయని, నగరంలో ఏ మూల చూసిన అద్భుతమైన రోడ్లు, రాత్రిపూట జిగేల్ మనేవిద్యుత్ లైట్లు, కేబుల్ బ్రిడ్జి నిర్మాణాలతో హైదరాబాద్ తరువాత మరో అద్భుత నగరంగా కరీంనగర్ జిల్లా విరాజిల్లుతోందని మంత్రి తెలిపారు. ప్రపంచ స్థాయి పర్యాటకులను ఆకట్టుకునేలా చేపడుతున్న మానేరు రివర్ ఫ్రంట్‌లో ప్రపంచంలోనే చైనా, సియాల్‌ల తరువాత కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేయనున్న అతి పెద్ద వాటర్ పౌంటెన్ పనులను ఏడాదిలో పూర్తిచేసి బోటింగ్ లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సకల జనుల విశ్వాసంతో తెలంగాణ సాధిస్తోన్న అభివృద్ధిని ఇలాగే కొనసాగిస్తూ, జాతీయ సమైక్యతా దినోత్సవ స్ఫూర్తితో జాతి సమగ్రతను నిలబెట్టుకుంటూ ఐక్యతను చెదరకుండా ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు.

## నిజాం నిరంకుశత్వాన్ని అణచివేసింది సర్దార్‌పటేల్



వీణవంక, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): నిజాం నిరుకుంశత్వాన్ని అణచివేసింది సర్దార్ వల్లబాయ్ పటేల్ అని మండలంలోని లస్మక్కపల్లి గ్రామ బిజేపి నాయకులు మద్దుల ప్రశాంత్‌పటేల్ అన్నారు. ఆదివారం సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని గ్రామ కూడలి వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం పరిపాలన నుండి అప్పటి హోంమంత్రి అయిన సర్దార్‌వల్లబాయ్‌పటేల్ చేపట్టిన సైనిక చర్య వల్ల తెలంగాణ విముక్తిపొంది స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. సర్దార్‌పటేల్ చేపట్టిన చర్య వల్ల తెలంగాణ ప్రజలకు నిరంకుశ నిజాం నవాబు పరిపాలన నుండి విముక్తి కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల రాజిరెడ్డి, బొంకూరి సమ్మయ్య ,నందికొండ కొండాల్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మర్రి రవి, మేకల ఇంద్రారెడ్డి, శెట్టి ప్రదీప్, లింగాల సాయి పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన స్లాబ్ పనులు ప్రారంభం



వీణవంక, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో ''ఎంఎన్ఆర్ఇజిఎస్'' నిధులతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ స్లాబ్ పనులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి అజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



కరీంనగర్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోఆదివారం స్థానిక మారుతీ నగర్ 30 వ డివిజన్‌లో ప్రజలకు మట్టి గణపతులను ఉచితంగా అందజేశామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు మట్టి గణపతులు ముద్దు అనే నినాదంతోతమ సంస్థ కార్యక్రమాలను నిర్వహిస్తూ వినాయక చవితి పండుగకు ముందు రోజు సుమారుగా 250 మట్టి గణపతులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా గుర్తించినప్పుడే మన వంతుగా సమాజానికి సేవ చేసినవారిమవుతామని తెలిపారు. వినాయక చవితి రోజున కరీంనగర్ బస్టాండ్ సమీపంలో మట్టి గణపతి పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనపురి సాగర్, తోట అనిల్, విక్కీ, క్రాంతి, విగ్నేష్, నయన్ పటేల్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

- శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షులు రాధాకుమారి



మంచిర్యాల, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు కూడా నినాయకచవితి పండుగ సందర్భంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకుని పర్యావరణాన్ని కాపాడాలని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షులు బి.రాధాకుమారి సంజీవరెడ్డి కోరారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా సేవా సమితి, ఏరియా ఎన్విరాన్మెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం సింగరేణి సేవాభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంపిణీ చేస్తున్న విగ్రహంలో ఒక విత్తనం కూడా ఉందని, పండుగరోజు పూజ చేసుకున్న మూడవ రోజో లేక నవరాత్రులు ఐన తర్వాతనో ఆ విత్తనాన్ని కుండీలో నాటాలని, అది ఉపయోగ పడే ఒక మొక్కగా వస్తుందన్నారు. ప్లాస్టర్ అఫ్ పారీస్ వాడడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిజిఎం(పర్సనల్ ) అరవింద్ రావు , గుర్తింపు సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కే.సురేందర్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ డి.జి.ఎం.హనుమాన్ గౌడ్, సీనియర్ పి.ఓ.పి.కాంతారావు, సేవాసమితి ఏరియా కో-ఆర్డినేటర్ కొట్టే జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన దినోత్సవంపై మాట మార్చే కెసిఆర్‌కు గుణపాఠం తప్పదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం దుర్మార్గమని, తెలంగాణ విలీన దినోత్సవంపై పూటకోమాట మాట్లాడే కెసిఆర్‌కు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి వ్యాఖ్యానించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజున పురస్కరించుకొని ఆదివారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నిజాం నవాబుల పరిపాలనలో దొరలు, దేశముకులు, రజాకార్ల ఆగడాలను ఎండగడుతూ తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేయడం కోసం 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులైన బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మక్దూం మోయునోద్దీన్‌లు తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఆ పిలుపునందుకొని వేలాదిమంది ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు అనేక సంఘాలు ఏర్పాటు చేసుకొని ప్రజా ఉద్యమాలు నిర్వహించారని, ఆ మహత్తర సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ షేక్ బందగి,అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డి లాంటి అనేకమంది విప్లవ వీరులతో పాటు 4500 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని, సాయుధ పోరాటానికి భయపడిన నిజాం నవాబు హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేశాడని వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కీర్తించడంలో హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేసినప్పటికీ 75 సంవత్సరాలుగా పాలక ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సందర్భంగా అనేక బహిరంగ సభల్లో నాటి పాలక ప్రభుత్వాలపై విరుచుకుపడి విలీన దినోత్సవాన్ని ఎందుకు జరపరని ప్రశ్నించిన కేసీఆర్ నేడు ఎందుకు జరపడం లేదో ప్రజలకు వివరించాలని, ఎంఐఎంకు భయపడాల్సిన అవసరం ఏముందని వెంకటస్వామి ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రానున్న రోజుల్లో ఉద్యమిస్తూ తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా హైదరాబాదులో జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లే వాహనానికి వెంకటస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బండ రాజిరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, బ్రామండ్ల పెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్, నలువాల సదానందం, కంది రవీందర్ రెడ్డి, బూడిద సదాశివ, నాయకులు తంగేళ్ల సంపత్,పున్నం కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను విస్మరించి కాంగ్రెస్ మొసలి కన్నీరు పెడుతోంది

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్



మంచిర్యాల, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): తెలంగాణా ప్రాంత ప్రజల ఆకాంక్షలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో సభ ద్వారా హడావుడి చేస్తూ ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తూ మొసలి కన్నీరు కారుస్తోందని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఆదివారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. మహనీయుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని తెలంగాణా ప్రజానీకం నమ్మేలాలేదన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చంద్ర బాబు ఏజెంట్ అని, ఆనాడు తెలంగాణా ఉద్యమాన్ని తాము చేస్తే, సమైక్యతా ఉద్యమం వైపు నిలబడ్డ వ్యక్తి రేవంతరెడ్డి అని విమర్శించారు. అలాంటి వ్యక్తి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రజలకు మంచిచేస్తుందా అని ప్రశ్నించారు. ధరణిని తీసేస్తా, 3 గంటల కరెంట్ చాలంటారు, రైతు, దళిత బంద్‌లు వద్దంటారు, తెలంగాణలోని అన్ని సంక్షేమ పథకాలన్నీ వద్దని తిరిగి పాత చీకటి రోజులకు తీసుకుపోయే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తోందని ఆరోపించారు. 1956లో తెలంగాణను ఇష్టం లేకున్నా ,బలవంతంగా ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ అని, 1969 లో 369 మంది యువకులను చంపిందే కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. సకాలంలో తెలంగాణను ఇవ్వకుండా మోసం చేసిందని, తమ పార్టీని కూల్చాలని చూసిందన్నారు. నీళ్ళు, నిధులు, ఉద్యోగాలు ఇవ్వకుండా తెలంగా సంస్కృతిని దెబ్బతీసిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్, బిజెపి రెండు జాతీయ పార్టీలు ఒక్కటే అన్నారు. సమైక్యత దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారని, తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ చేతిలో ఉంటేనే బాగుంటుందని, ఆయన నాయకత్వమే తెలంగాణాకు శ్రీరామా రక్ష అని సుమన్ పేర్కొన్నారు. తెలంగాణా సాధించుకున్న తర్వాత ఈ పదేళ్ళ కాలం లో ఎన్నో పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ,మంచి కార్యక్రమాలు చేపట్టిన కెసిఆర్ కు అందరు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో 9ఏళ్లలో సాధించిన అద్భుత ప్రగతి

- జాతీయ సమైక్యతను చాటేలా ఘనంగా జరిగిన వేడుకలు
- సంక్షేమం అభివృద్ధి దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- విద్యుత్, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం
- జాతీయ పతాకావిష్కరణ
- రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విఫ్ భానుప్రసాద్‌రావు

పెద్దపల్లి, సెప్టెంబర్ 17, (మనం ప్రతినిధి): స్వరాష్ట్రంలో ఐక్యతతో గత తొమ్మిది ఏళ్లలో అద్భుత ప్రగతి సాధించామని, దేశానికి ఆదర్శంగా సాధించిన అద్భుత ప్రగతిని కొనసాగించాలని రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ చీఫ్‌విఫ్ టి.భానుప్రసాద్‌రావు అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ చీఫ్‌విఫ్ భానుప్రసాద్‌రావు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని అన్నారు. దీనిని పురస్కరించుకొని జాతీయసమైక్యతా దినోత్సవానిన ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సుదీర్ఘ పోరాటం, అమరుల త్యాగ ఫలితం ఆధారంగా ప్రత్యేక తెలంగాణను సాధించామని, గత 9ఏళ్లలో అనేక రంగాలలో ఆగ్రగామిగా ఉంటూ దేశానికే ఆదర్శవంతంగా నిలిచామని అన్నారు. ప్రజల మధ్య ఐక్యతతో తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధిని ఇలాగే కొనసాగిస్తూ, మరింత అభివృద్ధికి పాటుపడుదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం రైతు బంధు, రైతుభీమా, 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా, రైతు వేదికల నిర్మాణం వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని, దేశంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమేనని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో అన్ని రంగాలలో అద్భుత పురోగతి సాధించి, దేశానికే ఆదర్శంగాతెలంగాణ నిలవడంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డిసిపి వైభవ్ గైక్వాడ్, అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్ లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ రేణుక, ఏసిపీ ఎడ్ల మహేష్, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



కరీంనగర్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): హైదరాబాద్ తుక్కుగూడ సభకు కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ శ్రేణులువేలాదిగా తరలి వెళ్ళారు. కాంగ్రెస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలోనగరంలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద కార్యకర్తలు, నాయకులతో కలసి నివాళ్లు అర్పించారు. కొత్త జయపాల్ రెడ్డి. అనంతరం వాహనాలకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. నగరంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో కొనసాగింది. ఈ సందర్భంగా కొత్త జయపాల్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 13 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని తెలిపారు. 1100 మంది అమర వీరుల్లో 290 మందిని మాత్రమే బీఆర్ఎస్ గుర్తించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయా కుటుంబాలను ఆదుకుంటామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వందకు పైగా సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు కొత్త జయపాల్ రెడ్డి.బీఆర్ఎస్ ప్రభుత్వంలో గుబులు మొదలైందని చెప్పారు. కరీంనగర్‌లో కుల, మత రాజకీయాలకు చెక్ పెట్టే రోజులు దగ్గరయ్యాయని పేర్కొన్నారు.

## విశ్వకర్మ జయంతి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాల్క సుమన్



మంచిర్యాల, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆదివారం మంచిర్యాల జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన యజ్ఞ మహోత్సవ విరాట్ విశ్వకర్మ ఉత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ పాల్గొన్నారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 17, (మనం న్యూస్) పెద్దలిం గాపూర్ గ్రామానికి చెందిన పసుల దేవయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం ప్రభుత్వ ఉపాధ్యాయులు గాలిపల్లి గ్రామానికి చెందిన అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి పరా మర్శించి 50కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మానిటరింగ్ కమిటీ మెంబర్ పసుల బాలరాజు,రహింఖాన్ పెట్ మాజీ సర్పంచ్ కమటం రాములు, గన్నేరం లచ్చయ్య, సావనపెల్లి జాను, నరేష్ తదితరు లు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

తొర్రూర్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్థూపాలను మండలంలోని కంటాయపాలెం గుర్తురు, అమ్మాపురం ,తోరూరు హరిపిరాల గ్రామాలలో అమర వీరుల స్థూపాల వరకు బైక్ ర్యాలీ సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ 1946లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకత్వాన రజాకార్లకు దేశ్ముకులకు ఫ్యూడల్ భూస్వామ్య శక్తులకు వ్యతిరేక మైన పోరాటం. దున్నేవానికి భూమి కావాలని జరిగిన మహత్తర పోరాటం 1951 వరకు సాగింది. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో జరిగిన ఈ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులది అని అన్నారు. తెలంగాణలో వేటికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో 4500 మంది ప్రాణాలను కోల్పోయారు. అంతిమంగా భారతదేశంలో భూ సమస్యను ఎజెండా



మీదికి తెచ్చిన చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు. ఈ చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాటం కాదు హిందూ ముస్లిం పోరాటం అనడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసి, ధరల స్థిరీకరణ చట్టాలు ఉల్లంఘించి, బిజెపి ప్రజలు వాడుకునే నిత్యవసర వస్తువుల ధరలను ఆహార ధాన్యాలను కృత్రిమ కొరత సృష్టించి పేదలపై భారాలు మోపిందని విమర్శించారు. రష్యా భారతదేశానికి కారు చౌకగా ఇస్తున్న వంట గ్యాస్‌ను మన దేశ ప్రజలకు ఇవ్వకుండా బడా కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీలకు దారాదత్తం చేసిన ఘనత బిజెపి మోడీది అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర తెలిసిన ప్రజలే బిజెపికి గుణపాఠం చెప్తారని అన్నారు.సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం భారతదేశం సమైక్యతతో ఉండాలి అంటున్నాడు. మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపి ఎజెండానే కెసిఆర్ అమలు చేస్తున్నాడని విమర్శించారు. దళితులకు ఇవ్వవలసిన దళిత బంధు టిఆర్ఎస్ బంద్ గా మారిందని ఆయన విమర్శించారు. తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులు కమ్యూనిస్టులు అంటేనే తెలంగాణని ఎప్పుడైనా తెలంగాణ కమ్యూనిస్టుల అడ్డేనని అని కమ్యూనిస్టుల పోరాటాలను ప్రజలంతా తొందరగా మర్చిపోరని వారు అన్నారు. ప్రజలందరూ కమ్యూనిస్టులను ఆదరించి అధికారంలోకి తీసుకువచ్చే దాంట్లో ముందు వరసలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, బోర స్వామి, మార్క సాంబయ్య, గుద్దేటి సాయి మల్లు, జమ్ముల శ్రీను, డోనక దర్గయ్య, కంటాయపాలెం ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, ఉమా గాని యాకయ్య, తిమ్మిడి రవి, తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, జితేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, కాయల ఎల్లయ్య, కుమార్, సోమన్న, ధరావత్ యాకన్న, సుమన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- మరిపెడలో నిరసన, రాస్తారోకో



మరిపెడ, సెప్టెంబరు 17, (మనం న్యూస్): 40ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, తమను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మరిపెడ అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్‌జిల్లా మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద ఆదివారం కళ్లకు గంతలతో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ఏళ్లుగా పని చేస్తున్నా తమనను గుర్తించకపోవటం శోచనీయమన్నారు. వారం రోజులుగా ధర్నా చేస్తున్నా ప్రభుత్వ పట్టించుకోకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను నెరవేర్చకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతను చాటిన బిఆర్ఎస్ నాయకులు



పెద్దవంగర, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగి ప్రజాస్వామ్య బద్ధ పరిపాలన దశకు చేరుకుని పరివర్తన చెందిన రోజు సెప్టెంబర్ 17 అని ఈదురు ఐలయ్య అన్నారు, ఆదివారం రోజున మండల కేంద్రంలోని జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఎగురవేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు సుధీర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు కోఆర్డినేటర్లు, కుల సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు తరలిన నాయకులు



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న విజయభేరి సభకు భీమదేవరపల్లి మండలం నుండి మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి 50 వాహనాలలో దాదాపుగా 400 పైగా కార్యకర్తలతో విజయభేరి సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ప్రవీణ్ రెడ్డి ఇంటి నుండి మూకుమ్మడిగా తరలి వెళ్లారు. ఈ విజయభేరి సభతో అధికారం దిశగా అడుగులు వేస్తామనినేడు సోనియాగాంధీ మరో డిక్లరేషన్తో తెలంగాణ ప్రజలకు అందించనున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందోత్సాహంతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, చిటికూరి రామచంద్రం, మంగ రామచంద్రం, మాడుగుల గోపి, శ్రీ రామోజ్ సమ్మయ్య, డబ్బా శంకర్, చిట్టంపల్లి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమ్మెకు బిజెపి సంపూర్ణ మద్దతు

- నల్లగుడ్డతో కళ్ళకు గంతలు కట్టుకొని అంగన్వాడీల నిరసన
- పాల్గొన్న బిజెపి నాయకులు భూక్య సంగీత



దంతాలపల్లి, సెప్టెంబర్17. (మనం న్యూస్) : మండల కేంద్రంలో 7వ రోజు జరుగుతున్న అంగన్వాడీలు నల్ల రిబ్బన్‌తో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ నిరవధిక సమ్మెకు మద్దతు పలికిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,నియోజకవర్గ నాయకురాలు భూక్యా సంగీత సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రకటించిన అలెవెన్సు ను కూడా ఇంకా రాష్ట్రప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు ఈ రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుందని అన్నారు,ఈ ప్రభుత్వాన్ని ఈ సారి ప్రజలు గద్దె ధింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు,వెంటనే అంగన్వాడీ లన్యాయమైన సమస్యలు పరిష్కరిచాలని ప్రభుత్వాన్ని కొరారు లేనిపక్షం లో ఇంకా ఆందోళనలు ఉధృత రూపం దాలుస్తాయని హెచ్చరించారు,అంగన్వాడీలుచేసే ఉద్యామనికి బిజెపి పార్టీగా వారికి అండగా నిలబడుతామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో నాయకులు పూర్ణచందర్, సాయి, వెంకన్న, అంగన్వాడీల అధ్యక్షురాలు రమాదేవి, విజయ, మంజుల, పంతం వెంకటలక్ష్మి, ఉమా, జ్యోతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.




# రాజరిక పాలనకు చరమగీతం పాడిన రోజు

- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ, సెప్టెంబరు 17, (మనం న్యూస్): దేశానికి స్వాతంత్రం సిద్ధించినా మన తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం కబంధ హస్తాల్లో నలిగిందని, అనంతరం పోరాటాల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణలో రాజరికపాలనకు చరమగీతం పాడి దేశంలో మమేకమయ్యామని, అందుకే నేడు అధికారికంగా జాతీయ సమైక్య దినోత్సవం జరుపుకుంటున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలో నిర్వహించిన జాతీయ సమైక్య కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరై సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మునిసిపల్ కార్యలయంలో చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సైదులు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, పోలీస్ స్టేషన్లో సీఐ రాజు, ఆయా కార్యాలయాల్లో ప్రొటోకాల్ అనుసరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె రాంబాబు, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, బాలాజీ, రెడ్డి,హెస్సేన్, దర్గయ్య, కోఆప్షన్ మెంబర్ మక్సూద్, కౌన్సిలర్లు మాచర్ల స్రవంతి భద్రయ్య, రేఖ లలితా వెంకటేశ్వర్లు, కిషన్, ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలపై యువతకు అవగాహన

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలి
- దంతాలపల్లి ఎస్ఐ సి హెచ్ రమేష్ బాబు




దంతాలపల్లి, సెప్టెంబర్17 (మనం న్యూస్): మండలం లోని 18 తేదీ నుండి జరుగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని దంతాలపల్లి ఎస్సై సి హెచ్ రమేష్ బాబు అన్నారు వివిధ గ్రామాల గణపతి ఉత్సవ కమిటీలు వివిధ, మతాల సబ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి అవగాహన కల్పించారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉత్సవ కమిటీలు అన్ని రకాల అనుమతులు తీసుకోవలని అన్నారు,డి జె కు అనుమతి లేదని అన్నారు,ఇతర మతాల వారుకుడా మత సమరస్యంగా మేదులుకోవాలని అన్నారు ఎలాంటి గోడవలు జరుగా కుండా గ్రామల్లో ప్రశాంత వాతావరణం లో ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేసారు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు, యువకులు పలుజాగ్రత్తలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య,భగ్గు,యకన్న తదితరులు వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతను చాటుదాం

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): జాతీయ సమైక్యతను చాటాలని అన్నారు ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతజాతి అంతా సమైక్య తభావంతో కలిసి ఉండాలని కోరారు.

సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యత దినోత్సవం భారతదేశమంతా ఘనంగా నిర్వహించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డి ఈ ఉపేందర్ కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, ఎండి సలీం, బండి ఇందిర వెంకన్న, అంబాల జ్యోత్స్న శివ, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, రాజేష్, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జన సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




గూడూరు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్) : హైదరాబాద్, తుక్కుగూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో తెలంగాణా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరీ భారీ బహిరంగ సభకు గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను, శ్రేణులను, కార్యకర్తలను తరలించారు. వారితోపాటు మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, జిల్లా నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రసూల్ మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు 70 ప్రైవేట్ వాహనాలు, 3 బస్సులు మరియు కార్యకర్తలు వారి వారి స్వంత వాహనాలలో భారీ ఎత్తున హైదరాబాద్ కి తరలి వెళ్లారు.

## లింగమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే



మరిపెడ, సెప్టెంబరు 17, (మనం న్యూస్): అనారోగ్యంతో గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న మరిపెడ 14వ వార్డు కౌన్సిలర్ గంధసిరి ఉపేంద్ర భర్త బీఆర్ఎస్ నాయకులు లింగమూర్తిని ఆదివారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె రాంబాబు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, బాలాజీ, రెడ్డి,హెస్సేన్, దర్గయ్య, కోఆప్షన్ మెంబర్ మక్సూద్, కౌన్సిలర్లు మాచర్ల స్రవంతి భద్రయ్య, రేఖ లలితా వెంకటేశ్వర్లు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ



మహబూబాబాద్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు జాతీయ పతావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక మండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్ పెద్ది సైదులు లైబ్రేరియన్ జి. వి జేందర్ రుద్రారపు వీరేందర్ బి భూలక్ష్మి, ఆర్సి విజ్ఞాన్, గుమ్మడి వెంకన్న, పిట్టల పిచ్చయ్య గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు భారీగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



పెద్దవంగర, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): బిఆర్ఎస్ అంతం కాంగ్రెస్ పంతం అంటూ హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే విజయ భేరి భారీ బహిరంగ సభకు వెళ్లే వాహనాలకు మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ జెండా ఊపి ప్రారంభించారు, ఆదివారం రోజున మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న విజయభేరి భారీ బహిరంగ సభకు వెళుతున్న సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ దొరల పాలన నుంచి విముక్తి కోసం సోనియా గాంధీ కంకణం కట్టుకున్నారని, రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, ఆవుల మహేష్, అనపురం వినోద్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సింగరేణి జీఎం కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ



ఇల్లందు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ఇల్లందు ఏరియా సింగరేణి జియం కార్యాలయ ఆవరణలో ఆదివారం మట్టి విగ్రహాలను ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ పంజాల శ్రీనివాసు అధ్యక్షతన ఆదివారం ఉచితంగా ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాల పుజలతోనే పుణ్య ఫలం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం మల్లారపు మలయ్య, ఏ.జి.ఎం(ఐ.డి)యం.గిరిధరరావు, డి.జి.యం.(పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడు,ఎస్టేట్ అధికారి శివ కుమార్,డిప్యూటీ మేనేజర్ మహేష్,సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొనారు. సెప్టెంబర్ 19 నుండి సామాజిక, ఆర్థిక సర్వే సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుండి ఇటీవల నూతన జెకె ఉపరితల గని విస్తరణ పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక సర్వేను విజయలక్ష్మి నగర్,తిలక్ నగర్ గ్రామాలలో సర్వేను గ్రామస్తులు అడ్డగించారు. వారి సందేహాలను నివృత్తి చేయడానికి శనివారం వై.సి.ఓ.ఎ క్లబ్ నందు ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన ఆ గ్రామల ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జె కె ఉపరితల గని విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించిన భూవిస్తరణ వివరాలను గ్రామల ముఖ్య నేతలు,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులకు పవర్ పాయింట్ ద్వారా వివరించారు. తదుపరి వారికి కలిగిన సందేహాలను ఎస్ ఓ టు జీఎం మల్లారపు మల్లయ్య. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కామేశ్వరరావు నివృత్తి చేశారు. తదుపరి జి.యం మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు వలన పరిసర గ్రామ ప్రజలకు వారి ఇండ్లకు ఎటువంటి ఇబ్బంది కలగదని,ఈ ప్రాజెక్టు ఇల్లందు ఏరియా మనుగడకు ముఖ్యమని,గ్రామస్తులు సింగరేణి సంస్థ రెవెన్యూ వారు మంగళవారం నుండి నిర్వహించే సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని కోరగా దానికి వారు ఎలాంటి అభ్యంతరం లేదని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడు, ఎస్టేట్ అధికారి శివ కుమార్,డిప్యూటీ మేనేజర్ మహేష్,సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి,సర్పంచులు కవిత, ధనసరి స్రవంతి, ఎంపీటీసీ సురేందర్ ఇతర ముఖ్య నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకి సీఐటీయూ ఏఐటీయుసి సంఘీభావం



ఇల్లందు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ఇల్లందు సీఐటీయు, ఏఐటియుసిల అధ్వర్యంలో ఆదివారం అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26000 లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇల్లందు తహశీల్దారు కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఆదివారం సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, ఏఐటీయుసి జిల్లా నేత దేవరకొండ శంకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. వెంటనే అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోజెస్, మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్, ఆర్ బీ జనార్ధన్ రాజు లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సమ్మె లో ఫాతిమా,రాంబాయి, బత్తుల దేవేంద్ర, మమత, నాగలక్ష్మి, వసంత, కారం పద్మ, సుజాత, వెంకట రమణ, అరుణ, వెంకటమ్మ, జయా, రాణి, విజయ, లక్ష్మి పద్మ, సమ్మెలో తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ ప్రవేశాలకు చివరి అవకాశం




మణుగూరు సెప్టెంబర్ 17, (మనం న్యూస్) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూర్చుడఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 21వ తేదీ నుండి 24 వరకు చివరి విడత ప్రవేశాలకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఇది చివరి అవకాశం అని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. మణుగూరు డిగ్రీ కళాశాలలో బిఎ ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, బికాం కంప్యూటర్స్, బిఎస్సి ఎంపీసీ, బి జెడ్ సి నందు ఖాళీగా ఉన్న సీట్లు నందు ప్రవేశం పొందవచ్చునని తెలియజేశారు.

## సెప్టెంబర్ 17 విద్రోహమే

- సిపిఐ(ఎమ్.ఎల్)న్యూడెమోక్రసి ఏరియా నేత జే.సీతారామయ్య



ఇల్లందుచ సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ప్రజల రక్తం ఏరులా పారిన రోజు విద్రోహమే కాని మరొకటి కాదని ఇల్లందు సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఏరియా సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ భవన్ లో ఎండిరాసుద్దీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టులపై ఉక్కుపాదం మోపడాన్ని విమోచన, విలీనం, జాతీయ సమైక్యత అంటూ ప్రజా బిఆర్ఎస్, బిజెపి శక్తులు మాట్లాడ టం చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బి.రామ్ సింగ్, పిడి ఎస్యు జిల్లాఅధ్యక్షులు ఏ.సాంబ, ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ రేల్ల నాగలక్ష్మి ప్రసంగించారు. కొండపల్లిశ్రీనివాసు, పి.లింగయ్య,రావూరి ఉపేందర్ రావు, బియ్యన్ని కాంతారావు, మండల వీరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



ఖమ్మం, సెప్టెంబర్ 17, (మనం బ్యూరో) : నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిసి సంక్షేమ శాఖ ద్వారా చేతి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమల రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి

- దమ్మపేట నుంచి మందలపల్లి వరకు బైక్ ర్యాలీ
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): దమ్మపేట మండల కేంద్రంలో, మందలపల్లిలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా దమ్మపేటలోని పాల్వంచ రోడ్డు వద్ద ఉన్న బ్రహ్మం ఆలయం వద్ద జెండాను ఆవిష్కరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడే అందరితో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దమ్మపేట పట్టణంలోని శివాలయానికి 50 లక్షలు, వేణుగోపాల స్వామి వారి ఆలయానికి 50లక్షలు ప్రభుత్వం తరుపున అభివృద్ధి కోసం మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం దమ్మపేట నుంచి మందలపల్లి వరుకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, సర్పంచ్‌లు ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, మడివి దుర్గ, దమ్మపేట టౌన్ ఆఖిల పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, పగడాల రాంబాబు, అబ్దుల్ జిన్నా, పానుగంటి చిట్టి బాబు, వీరబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ,బండ్ల లక్ష్మయ్య, విశ్వకర్మ సంఘం పెద్దలు ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ రామానుజ చారి గౌరవ సలహాదారులు నరసింహ చారి గురుస్వామి దమ్మపేట మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దాస రోజు రామారావు, యువకులు, మహిళలు, తదితరులు ఉన్నారు.

## రేషన్ కోసం ఈ కేవైసీ తప్పనిసరి

- రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సింగిశాల ప్రసాద్



కల్లూరు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): రేషన్ వినియోగదారులు రేషన్ కార్డులో నమోదైయున్న ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు వారి ఆధార్ కార్డుకు రేషన్ కార్డులో ఉన్న తమ పేరును అనుసంధానం కోసం ఈ కేవైసీ చేయించుకోవాలని రేషన్ డీలర్ల జిల్లా ఉపాధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు సింగిశాల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వినియోగదారులు మీ దగ్గరలో ఉన్న రేషన్ షాపుకువెళ్లి వేలిముద్ర ద్వారా గాని ఐరిష్ తో గాని మీ ఆదార్ కార్డును అనుసంధానం చేసుకోకపోతే ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం నిలిచిపోయే అవకాశాలున్నాయని తెలిపారు. వీలైనంత త్వరగా ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రేషన్ షాపుకైనా వెళ్లి మీ కార్డు నంబర్ చూయించి ఈ కేవైసీ చేయించుకోవచ్చు. సాధ్యమైనంతవరకు మీ పేరు నమోదైన షాపులో చేయించుకోవడం ఉత్తమం. ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారు వచ్చినప్పుడు చేయించుకోవచ్చు. రేషన్ కార్డులో పేరు లేని వారిని రేషన్ షాపుకు తీసుకురావాల్సిన అవసరం లేదని అన్నారు. కొత్తగా వచ్చిన కోడలు పుట్టింటి దగ్గర రేషన్ కార్డులో నమోదై ఉంటే అక్కడి కార్డు నంబర్ వ్రాసుకొని వచ్చి ఇక్కడ కూడా చేయించుకోవచ్చు. ఒకవేళ వారి పేరు కార్డులో తొలగించి ఉంటే ఎక్కడా కూడా ఈకేవైసీ చేయడానికి వీలుపడదు. షాపుకు వచ్చే ప్రతి ఒక్కరు తమ రేషన్ కార్డు తీసుకురావలసి ఉంటుంది. ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకున్న తరువాత రేషన్ షాపుకు వచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలి. ఆదార్ నంబర్‌కు అనుసంధానం కాకపోతే ప్రభుత్వం ఏదైనా మార్గదర్శకాలు ఇచ్చేవరకు వేచి చూడాలని తెలిపారు. ఇంకెలాంటి సందేహాలున్న సంబంధిత తహశీల్దార్ గాని స్థానిక డీలర్ ను గాని సంప్రదించగలరని కోరారు.

# ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ విమోచనం



ఏన్కూరు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణకు విమోచనమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలం పరిధిలోని తూతక లింగన్నపేట, భగవాన్ నాయక్ తండా, అరికాయలపాడు గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రజాకార్ల పాలనలో ఎన్నో దురాఘాతాలను అనుభవించారని, రజాకార్లు ఎందరో దేశభక్తులను చిత్రవధలకు గురిచేసి చంపేశారని, మహిళలను వివస్త్రలను చేసి బతకమ్మలు ఆడించారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి దుర్మారులను కాంగ్రెస్, కమ్యూనిస్టులు, అధికార బిఆర్ఎస్ పార్టీలు వెనకేసుకొస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడానికి వెనకడుగు వేస్తూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రజాకార్ల మెడలు వంచి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్య, సాహసాలను కొనియాడారు. అలాంటి త్యాగధనుల త్యాగాలను కాంగ్రెస్, కమ్యూనిస్టులు తెలంగాణ సమాజానికి తెలియకుండా కనుమరుగు చేసారని తెలిపారు. తెలంగాణ వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని మాయమాటలు చెప్పిన కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తరువాత కుంటి సాకులు చెపుతున్నాడన్నారు. తెలంగాణ ప్రజలను ఊచకోత కోసిన నిజాం కాంగ్రెస్ మిత్రపక్షాలకు, కేసీఆర్‌కు దేవుడిలా కనిపిస్తున్నాడని దుయ్యబట్టారు. ఇలాంటి నాయకుల కల్లబొల్లి మాటలను తెలంగాణ ప్రజలు ఇకనైనా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గుగులోత్ శశికిరణ్, చింతనబోయిన రాందాస్, కార్యదర్శి గుగులోత్ మనోహర్, నాయకులు వజినేపల్లి దర్గయ్య, గుగులోత్ రాములు, ధర్మరాజుల హనుమంతరావు, ఏర్పుల భిక్షం, బర్రోత్ రాంగోజి, వీరన్న, బాలా తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే

- మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నరసయ్య



ఇల్లందు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దినమేనని మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. ఇల్లందు సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ పరాజయ ముఖంలో వున్న నిజాం ప్రభువును రక్షించడం, తెలంగాణాలో కమ్యూనిస్టుల పట్టును ధ్వంసం చేయడం, ప్రజల పోరాటాన్ని, కమ్యూనిస్టుల సాయుధ పోరాటాన్ని నెత్తురు టేరుల్లో ముంచడం 1948 సెప్టెంబర్ 17 పటేల్ పోలీస్ యాక్షన్ అసలు లక్ష్యమని, అందుకే సెప్టెంబర్ 17 తెలంగాణా సాయుధ పోరాటానికి, ప్రజల విజయాలకు విద్రోహం జరిగిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, నాయకులు పిల్లి మల్లేష్ కే వీరన్న పిడిఎస్యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వి, శ్రీశ్రీ, గణేష్, పార్థు, తరుణ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మదన్ లాల్



ఏన్కూరు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): మండలంలో అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ వైరా అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ఏగుముడి రాములు భౌతికాయాన్ని మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత నూకలంపాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన లేళ్ళ మనోజ్ కుమార్ పెద్దకర్మకు హాజరయ్యారు. మనోజ్ చిత్రపటానికి పూలమాలలు వేసీ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేడేపల్లి గ్రామంలో భూక్య నాగులు దశదినకర్మకు హాజరై, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను ఓదార్చి ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, నాయకులు నామా వెంకయ్య, యండ్రాతి మోహన్ రావు, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, భూక్య శివ, భూక్య బాలాజీ, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, బట్టు హనుమంత రెడ్డి, షేక్ నజీర్, పండు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఆద్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవం




ఖమ్మం, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. జవహర్ లాల్ నెహ్రూ సూచన మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో తెలంగాణాను భారత దేశంలో విలీనం చేసేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల దౌర్జన్యాలకు సాగిన పోరాటం నుండి విముక్తి పొందిన రోజు అని కొనియాడారు. అనంతరం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న విజయ భేరి సభకు భారీ ఎత్తున బయల్దేరిన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్, పీసీసీ సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, దేవత్ దివ్యా నాయక్, కొత్తపల్లి పుష్ప, మహమూద్, సంపటం నరసింహారావు, నల్లమోతు రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీలో గల పల్లె ప్రకృతి వనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పునర్జీవన చర్యలో భాగంగా అడవులలో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు రక్షణ చర్యలు తీసుకోవడం వల్ల దట్టమైన అడవులు ఏర్పడుతున్నాయన్నారు. గ్రామీణ ప్రజానీకానికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం వల్ల అందరికీ సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పిటిసి పోశం నర్సింహారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూజారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకలు







నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ గ్రామ పంచాయతీలకు మంత్రి చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ డి.రాజేశ్వర్, మార్క్ ఫెడ్ ఛైర్మన్ మారగం గారెడ్డి, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, వివిధ శాఖల అధి కారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..

బోధన్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.ఆర్ దేశాయ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ షకీల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినోద్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం



ఆర్మూర్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా ఆర్మూర్‌లో బీజేపీ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో, వృద్ధ ఆశ్రమంలో ఆదివారం కేక్ కట్ చేసిపండ్లు పంపిణీ చేశారు. ఆర్మూర్ బస్ స్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ బీజేపీ నాయకులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోది భారత దేశ ప్రజల అదృష్టం అని తెలిపారు. ప్రపంచ దేశాలు సైతం మోది నీ చూసి గర్విస్తున్నారని తెలిపారు. ఆయన ఆయురారో గ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చ అధ్యక్షుడు యామద్రి భాస్కర్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, ఆర్మూర్ అసెంబ్లి కన్వీనర్ పలెపు రాజు, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



బోధన్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులన ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలి

- ఎమ్మెల్యే గణేష్ గుప్తా
- మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



నిజామాబాద్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): ప్రతి ఒక్కరు మట్టి గణపతిలు ప్రతిష్టించుకుని పర్యావరణాన్ని కాపాడాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహకారంతో నిజామాబాద్ జిల్లాలోని యువజన సంఘాలకు ఆదివారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే సదుద్దేశంతో మట్టి ప్రతిమలను పంపిణీ ని శ్రీకారం చుట్టిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణం బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు. యువజన సంఘాలు మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటు చేయాలని, వినాయక చవితి పండుగను సంతోషాలతో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రామ్ కిషన్ రావు, నుడ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సూదం రవి చందర్, సిర్ప రాజు, సత్య ప్రకాశ్, పంచారెడ్డి సూరి, జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు, లక్ష్మీ నారాయణ భరద్వాజ్, చిన్నూ గౌడ్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

- పౌర హక్కుల సంఘం నాయకులు వి.సంగం



బోధన్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): సెప్టెంబరు 17వ తేదీ తెలంగాణ విమోచనం, విలీన దినం కాదని ముమ్మాటికి విద్రోహ దినమే అని పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు వి.సంగం అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం రాజు నిజాం పాలించిన తెలంగాణ ఆస్థానాన్ని సర్దార్ పటేల్ ఆధ్వర్యంలో సైన్యాలు వచ్చి సెప్టెంబర్ 17న అతన్ని ఓడించి భారత్‌లో కలుపుకోవడం జరిగిందని కాబట్టి అది విమోచన అని అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో నిజాం సైన్యాలను ఓడించి దేశంలో కలుపుకున్నాం కనుక అది విలీన దినమని అంటున్నారని తెలిపారు. కానీ ఆరోజు నిజాం పాలనలో ఆయన ఆగడాలకు వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ పాలనలకు వ్యతిరేకంగా ముఖ్యంగా దేశ్ముకులు, భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో గుత్పల సంఘాలు పెట్టుకుని ఆ పోరాటాన్ని సాయుధ పోరాట స్థాయికి తీసుకపోయారని తెలిపారు. ఆ పోరాట ఫలితమే దేశ్ముకుల,భూస్వాముల భూములను మూడు వేల గ్రామాలలో 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచి పెట్టారన్నారు. దేశంలోని పెట్టుబడిదారులు,భూస్వాములు కుట్రను అణిచివేయడానికి నిజాంతో లోపాయికారిగా ఒప్పందం చేసుకొని సెప్టెంబరు 14 నాడు పటేల్ సైన్యాలు తెలంగాణలో ప్రవేశించగానే 17వ తేదీన లొంగిపోయినట్లు నాటక మాడారని ఆరోపించారు. సెప్టెంబరు 17 న వచ్చిన సైన్యాలు నిజాం లొంగిపోయినా వెళ్లిపోకుండా కమ్యూనిస్టు పార్టీ నాయకుల పైన దాడులు చేసి నాలుగు వేల మందిని హతమార్చారని, వేలాది మందిని జైళ్లల్లో బంధించారన్నారు. అనేక మందిని చిత్రహింసల పాలు చేశారని, పేద ప్రజలు హస్తగతం చేసుకున్న మూడు వేల గ్రామాలలోని 10 లక్షల ఎకరాల భూములను తిరిగి భూస్వాములకు అప్పచెప్పారని అందుకే సెప్టెంబరు 17 ముమ్మాటికి విద్రోహ దినమే అని అన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర నాయకులు నరేందర్,జిల్లా నాయకులు గంగాధర్, మల్లేష్ మాట్లాడారు. డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్, బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్,ఎడపల్లి మండల కార్యదర్శి గుమ్మల గంగాధర్, రెంజల్ మండల కార్యదర్శి పుట్టి నాగన్న, నందిపేట్ మండల కార్యదర్శి పి.సాయిరెడ్డి, ప్రగతి శీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు నాగమణి, జిల్లా కోశాధికారి బీపాషా బేగం, రెహానా బేగం, నాయకులు ఒడ్డెన్న, సుల్తాన్, సాయిలు, సీతారాం, శంకర్, పోశెట్టి, గంగారాం, ఐఎఫ్టీయూ నాయకులు బండారి లక్ష్మణ్, ఈర్షద్, కాజా, ఇజాజ్, పోశెట్టి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోచారానికి మద్ధతునిస్తూ మున్నూరు కాపు సంఘం ఏకగ్రీవ తీర్మాణం



బాన్సువాడ సెప్టెంబర్ 17. (మనం న్యూస్): బాన్సువాడ శాసనసభ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బాన్సువాడ గ్రామీణ మండలం, బోర్లం గ్రామంలోని మున్నూరుకాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి తీర్మాణ కాపీని అందించారు. ఈ సందర్భంగా పలువురు మున్నూరు కాపు సంఘ నాయకులు మాట్లాడుతూ బోర్లం గ్రామంలో అభివృద్ధి అంతా పోచారం కృషి తోనే జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆయన విజయం సాధిస్తేనే భవిష్యత్తులో కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని, తామంతా పోచారం శ్రీనివాసరెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. మిగిలిన పార్టీలు, నాయకులు ఎన్నికల ముందు ఓట్ల కోసం వస్తారు, మళ్ళీ అయిదు సంవత్సరాలు కనబడరని వ్యాఖ్యానించారు. కానీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాలలో తోడు ఉండే నాయకుడు పోచారం శ్రీని వాస్ రెడ్డి అని తెలిపారు. తమ జెండా గులాబీ, మా ప్రయాణం కారులోనే అని వేరే పార్టీల నాయకులు సంఘం సభ్యుల ఇంటికి ప్రచారానికి రావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెర్రె నర్సింలు, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ బాన్సువాడ మండల కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సునుగురు సత్యం, కార్యదర్శి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోరాడి తెచ్చుకున్న తెలంగాణాలో అన్ని వర్గాలకు న్యాయం జరగడం లేదు

- బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల, సెప్టెంబర్ 17 (మనం న్యూస్) : పోరాడి తెచ్చుకున్న తెలంగాణాలో అన్ని వర్గాలకు న్యాయం జరుగడం లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని అర్చన టెక్స్ చౌరస్తా, బిజెపి జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాలను ఆయన ఆవిష్కరించారు. సర్దార్ వలభాయ్ పటేల్ చిత్రపటానికి నాయకులూ,కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారంగా నిర్వహిస్తామన్న మాటను ముఖ్యమంత్రి కెసిఆర్ నిలబెట్టుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాటమార్చి జాతీయ సమైక్య దినోత్సవం అని కొత్త నాటకాలకు తెర తీశారని ఆరోపించారు. కుటుంబ పాలన కాకుండా అందరికి అంత్యోదయ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకురావాలన్నారు. దేశంలో ప్రధాని నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి ఇక్క డ కూడా జరగాలంటే బిజెపి ప్రభుత్వం రావాలన్నారు. ప్రభుత్వ ఫలాలు చిట్ట చివరి వ్యక్తి వరకు చేరేలా తమ కార్యాచరణ ఉంటుందని, నాయకులు, కార్య కర్తలు దాని కోసం పనిచేస్తారన్నారు. ప్రధాని మోడీ జన్మ దినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రజినిష్ జైన్, పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర రావు, తాజ్ ఖాన్, రఘునందన్, గాజుల ప్రభాకర్, చిప్పరి రాజ మలయ్య, బుద్ధరపు రాజమౌళి, అమిరిషెట్టి రాజు, రాకేష్ రేన్వా, నాగుల రాజన్న, పల్లె రాకేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విరాట్ విశ్వకర్మ మహోత్సవం

- మహనీయుల చరిత్ర ముందుతరాలకు అందించాలి
- ఆధ్యాత్మిక భావంతో ఆట్టహాసంగా విశ్వకర్మ ఉత్సవ యజ్ఞమహోత్సవం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ



పెద్దపల్లి, సెప్టెంబర్ 17. (మనం ప్రతినిధి): మనదేశంలో దైవ సమానులైన విరాట్ విశ్వకర్మ వంటి మహనీయుల చరిత్ర ముందు తరాలకు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవం విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ యజ్ఞ మహోత్సవ విరాట్ విశ్వకర్మ వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూంగా, ఆధ్యాత్మికతో, భక్తి శ్రద్దలతోఅన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహా నీయులు దైవసమానులు ఉన్నారని మనభవిష్యత్తు తరాలు తెలుసుకోవా లని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహదపడుతాయని అన్నారు. విశ్వక ర్మ సంఘం నేతలు మాట్లాడుతూ అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ మహోత్సవాల సందర్భంగా అధికారికంగా సెలవు ప్రకటిచాలని సంఘం నాయకులు ప్ర భుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభి వృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్ర తినిధులు, విశ్వకర్మ కుల సంఘాల ప్రతినిధులు, వోపా అధ్యక్షులు ఎర్రో జు రాజేంద్రప్రసాద్, కాసర్ల శ్రీనివాస్, ఎర్రోజు వేణుగోపాల్, బస్వప్రాతుని వెంకటనర్సయ్య, విశ్వకర్మలు పాల్గొన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



నిజామాబాద్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ డి.రాజేశ్వర్, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, బీ.సీ సంక్షేమ శాఖ అధికారులు రమేష్, నర్సయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా మినార్‌పల్లి



బోధన్, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): మండలంలోని మినార్ పల్లి గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు దక్కింది. ఆదివారం తెలంగాణా జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ హీరాబాయ్ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

- ఎస్సై మెగావత్ స్రవంతి



కోటపల్లి, సెప్టెంబర్ 17. (మనం న్యూస్): గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిస రిగా తీసుకోవాలి కోటపల్లి మండల ఎస్సై మెగావత్ స్రవంతి సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండపాల నిర్వాహకులు, కమిటీలని ర్వాహకుల వివరాలను పోలీస్ స్టేషన్లో తెలియజేయాలన్నారు. అను మతులు పొందిన చోట ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం, లౌడ్ స్పీకర్లు, బాణాసంచాలతో ఇతరులను ఇబ్బంది పెట్టడం, నిమర్జనం సమయంలో ఆస్లీల నృత్యాల వంటివి తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు.

## కృష్ణా జలాలతో మరియమ్మ సేవాలాల్ మహరాజ్‌లకు అభిషేకం



కోడంగల్ సెప్టెంబర్ 17 మనం న్యూస్ : శనివారం రోజు మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభానికి వెళ్ళిన కోడంగల్ బిఆర్ఎస్ నాయకు లు కృష్ణ జలాలు తీసుకువచ్చి, దేవాలయాలలో అభిషేకాలు చేశారు. బొంరాస్ పేట్ మండలంలోని బొట్లవాణి తండాలో తండావాసులు కృష్ణా జలాలను కలషంలో తీసుకువచ్చి, ఆదివారం రోజు తండాలోని మరియమ్మ, సేవాలాల్ మహరాజ్ ఆలయాల్లో అభిషేకాలు గావించా రు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెహ్రూ నాయక్, సర్పంచ్ మేగ్యానాయక్, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాష్, ఆలయ పూజారి రవినాయక్,వార్డుమెంబర్‌కాలునాయక్,తార్యానాయక్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (మనం ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, మట్టి వినాయక విగ్రహాలనే పూజించుకోవాలని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థినీ, విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈసందర్భంగా గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ మన దేశం సర్వ మతాల సమ్మేళనం అని, హిందువులు తమ ప్రతి పని ప్రారంభించే ముందు విఘ్నేశ్వరున్ని ప్రార్థించిన అనంతరం ఆ కార్యక్రమాలను చేయడం ఒక సాంప్రదాయంగా భావిస్తారని తెలిపారు. అందుకే మనం అందరం పవిత్రంగా పూజించే ఆవినాయక విగ్రహాన్ని పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించుకుందామని విద్యార్థులకు పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటీలు నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# మీకు మిగిలింది 100 రోజులే!

హైదరాబాద్,సెప్టెంబర్ 17 (మనం న్యూస్): తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీజేపీ, ఎంఐఎం సహా ఎవరు మద్దతుగా వచ్చినా సరే వంద రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోవడం ఖాయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కేవలం బీఆర్ఎస్తోనే కొట్లాడటం లేదని.. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోందని చెప్పారు. ఈ మూడు పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని.. కాంగ్రెస్ను అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం సాయంత్రం జరిగిన 'కాంగ్రెస్ విజయభేరి'సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. అటు కేంద్రంలోని బీజేపీ, మోదీ ప్రభుత్వ విధానాలతోపాటు రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో బీజేపీ విస్తరింపజేస్తున్న హింసను, విద్వేషాన్ని అడ్డుకుని ప్రేమను పంచేందుకు తాము 'విద్వేషపు మార్కెట్లో ప్రేమ దుకాణం' తెరిచామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది తామేనని.. ఆ వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. విజయభేరి సభలో రాహుల్ గాంధీ ప్రసంగం ఆయన మాటల్లోనే.. బీఆర్ఎస్ అంటే బీజేపీ రిష్తేదార్ (బంధువుల) సమితి. పార్లమెంటులో బీజేపీకి అవసరమైన ప్రతీ సందర్భంలో బీఆర్ఎస్ మద్దతు పలకడం నా కళ్లతో చూశాను. కిసాన్ బిల్లులు, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు, జీఎస్టీ తదితరాలపై నరేంద్ర మోదీ ఒక్క సైగతోనే బీఆర్ఎస్ మద్దతు పలికింది. ఈ రోజు తుక్కుగూడ బహిరంగ సభ జరుపుతుంటే ఆ మూడు పార్టీలు ఒకేసారి సభలు నిర్వహించి కాంగ్రెస్‌కు అంతరాయం కలిగించాలనుకున్నారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉండటం వల్ల మా బహిరంగ సభ విజయవంతమైంది. రాజకీయాల్లో ఎవరితో కొట్లాడుతున్నామో, మనకు వ్యతిరేకంగా నిలిచే శక్తులేంటో పూర్తి అవగాహనతో ఉండాలి.

### కేసీఆర్‌పై కేసులు పెట్టడం లేదేం?

కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు కొత్త మార్గాల కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు పరస్పరం ఫోన్లు చేసుకుంటాయి. మేం ఎక్కడ బీజేపీతో కొట్లాడుతామో ఆయా రాష్ట్రాలకు ఎంఐఎం వచ్చి అంతరాయం కలిగిస్తుంది. ఈ మూడు పార్టీలు భాగస్వాములుగా మారి ప్రజలకు నష్టం చేస్తున్నాయి. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను అడ్డు పెట్టుకుని ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేస్తు న్న మోదీ ప్రభుత్వం.. అవినీతిలో అన్ని రికార్డులు బద్దలుకొట్టిన కేసీఆర్కు వ్యతిరేకంగా ఒక్క కేసూ పెట్టడం లేదేం? ఎంఐఎం నేతలపైనా ఎలాంటి కేసులు పెట్టడం లేదేం? కేవలం విపక్షాలపైనే దాడులు ఎందుకు జరుగుతున్నాయి? కేసీఆర్ను, ఎంఐఎంను తనవారిగా భావిస్తున్నందునే ప్రధాని మోదీ వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయడం లేదు.

### ఒక్క కుటుంబం కోసం ఇవ్వలేదు

కేసీఆర్ లాభం కోసం, ఒక్క కుటుంబం కోసం మేం తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వలేదు. పేదలు, రైతులు, మహిళలు, కూలీల కోసం తెలంగాణ ఇచ్చాం. కానీ ఇక్కడ అన్ని ప్రయోజనాలు సీఎం కుటుంబానికే అందుతున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తుంది. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా తెలంగాణ ఇచ్చారు. ఇటీవలే పొరుగు రాష్ట్రం కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నెరవేర్చింది. తెలంగాణలో ఇచ్చిన ఆరు హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అమలు చేస్తాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నా కల: సోనియా

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూడటం తన కల అని, తెలంగాణలోని అన్ని వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ చెప్పారు. కాంగ్రెస్‌కు ప్రజలంతా మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం తుక్కుగూడ విజయభేరి సభలో సోనియాగాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ గ్యారంటీల్లో ఒకటైన 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రకటించిన ఆమె.. కొన్ని నిమిషాల్లోనే తన ప్రసంగాన్ని ముగించారు. 'నా సహచర నేతలతో కలసి తెలంగాణ వంటి గొప్ప రాష్ట్రానికి జన్మనివ్వడం ఎంతో సంతోషంగా ఉంది.

ఈ రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ఇప్పుడు మా విధి. ఈ చారిత్రక దినోత్సవ సందర్భంలో మీతో ఉన్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆరు గ్యారంటీలు ఇస్తున్నాం. అందులో 'మహాలక్ష్మి' పథకం మొదటిది. తెలంగాణ సోదరీమణులకు సాధికారత కల్పించే ఈ ప్రకటన చేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నా. 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తాం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ను ఇవ్వబోతున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సులలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం'' అని సోనియా హామీ ఇచ్చారు. తెలంగాణ సోదర సోదరీమణులారా అంటూ ప్రసంగం ప్రారంభించిన సోనియా.. 'జై హింద్.. జై తెలంగాణ' నినాదంతో ముగించారు.

### ప్రజల సొమ్మంతా కేసీఆర్ కుటుంబం చేతిలోకి..

దేశంలో అదానీ లబ్ధికోసం మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ విషయాన్ని లోక్‌సభలో మాట్లాడినందుకు నా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఇక్కడ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వ సొమ్మును తన కుటుంబానికి కట్టబెడుతున్నారు. కేసీఆర్ తన మద్దతుదారు కాబట్టే ఇక్కడ జరుగుతున్న అవినీతిపై మోదీ విచారణ జరిపించడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం ఏళ్లుగా ప్రజల సొమ్మును దోపిడీ చేస్తోంది.

కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగింది. ధరణి పోర్టల్ తెచ్చి ప్రజలు, దళితుల భూములు లాక్కున్నారు. రైతుబంధుతో పెద్ద రైతులకే లాభం జరుగుతోంది. పేదలకు ఇళ్లు నిర్మించలేదు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్లను లీక్ చేశారు, 2 లక్షల ఉద్యోగ ఖాళీల భర్తీ ఊసే లేదు. ఇవన్నీ ప్రజల సొమ్మును దోపిడీ చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎంచుకున్న మార్గాలు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సొమ్మును వాపస్ చేస్తాం.

### కాంగ్రెస్ ప్రకటించిన ఆరు వాగ్దానాలివే..

1. మహాలక్ష్మి పథకం.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెలా రూ.2,500

పేద మహిళలకు కేవలం రూ.500కే వంట గ్యాస్ సిలిండర్

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.

2. రైతు భరోసా.. ప్రతిఏటా రైతులతో సహా కౌలు రైతుకు రూ.15 వేలు

వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు

వరికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్

3. ఇందిరమ్మ ఇళ్ల పథకం.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం

4. గృహజ్యోతి పథకం.. గృహజ్యోతి పథకం కింద పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్

5. చేయూత పథకం.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా

చేయూత కింద నెలకు రూ.4 వేల పింఛన్

6. యువ వికాసం.. యువ వికాసం కింద కళాశాల విద్యార్థుల కోచింగ్ ఫీజు కోసం రూ.5 లక్షల వరకు సాయం.

# తెలంగాణ ప్రజల పోరాటం ఫలించింది



- నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన ఏర్పాటైన ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామన్న హామీ నెరవేర్చకుండా ప్రజల్ని పాలకులు మోసం చేశారు : సీడబ్ల్యూసీ
- ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశాలు
- తెలంగాణ ప్రజలకు నేతల కీలక విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (మనం న్యూస్): సీడబ్ల్యూసీ సమావేశాల ముగింపు వేళ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కీలక విజ్ఞప్తి చేసింది. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని.. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరింది. 2014లో తెలంగాణ ఆవిర్భావంతో తెలంగాణ ప్రజల పోరాటం ఫలించిందన్న సీడబ్ల్యూసీ.. నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన ఏర్పాటైన ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామన్న హామీని నెరవేర్చకుండా ప్రజల్ని పాలకులు మోసం చేశారని మండిపడింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించడాన్ని సీడబ్ల్యూసీ సగర్వంగా గుర్తు చేసుకుంది. యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ తీర్మానంలో ప్రస్తావించింది. ఇప్పటికే తొమ్మిదేళ్లు గడుస్తున్నా బంగారు తెలంగాణగా మారుస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చకుండా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని మండిపడింది. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. బంగారు తెలంగాణ కలను ప్రజ్వలింపజేసి.. ప్రజలకు మంచి భవిష్యత్తును అందించాల్సిన సమయం ఇదేనని తీర్మానంలో పేర్కొంది. మరోవైపు, రెండు రోజుల పాటు హైదరాబాద్లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశాలు ముగిశాయి.

సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్రంలో కుటుంబ పాలన సాగిస్తూ ప్రజల వాణిని వినడంలేదని.. బంగారు భవిష్యత్తు ఇస్తామని వాగ్దానం చేసి రాష్ట్రాన్ని గతంలో నిజాం పాలన వైపు లాక్కెళ్తున్నారని ఆక్షేపించింది. ధరణి పోర్టల్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ కాలం నాటి భూమి హక్కులను తొలగిస్తోందని.. మరీ ముఖ్యంగా ఆదివాసీలు, మైనార్టీలు, దళితులు, ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించింది. కాళేశ్వరం వంటి నీటిపారుదల ప్రాజెక్టులు బీఆర్ఎస్కు అనుయాయులైన కాంట్రాక్టర్లకు ఆదాయ వనరులుగా మారాయని ఆరోపించింది. కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ఇష్టారీతిన ప్రయివేటీకరించడం ద్వారా ఎన్నో ఆశలు కలిగిన, కష్టపడే స్వభావం కలిగిన యువతకు అవకాశాలు తగ్గుతున్నాయని పేర్కొంది. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, విద్యా సంస్థలు, ఆస్పత్రుల ప్రైవేటీకరణతో ప్రజలకు ఆ సేవలు అందుబాటు ధరలో లేకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చరిత్ర లిఖించేందుకు సిద్ధంగా ఉందన్న సీడబ్ల్యూసీ.. తెలంగాణ ప్రజల కోసం ఆరు హామీలను ప్రకటించనున్నట్టు తెలిపింది.

ఎన్నికల సమరానికి తాము సిద్ధమేనని కాంగ్రెస్ ప్రకటించింది. త్వరలో ఐదు రాష్ట్రాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్ణయాత్మకమైన తీర్పు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్లో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రెండో రోజు సమావేశాల్లో మరో తీర్మానాన్ని ఆమోదించింది. 2024 లోక్సభ ఎన్నికలకు తమ పార్టీ సన్నద్ధతను వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ.. దేశ ప్రజలు మార్పును కోరుకొంటున్నారని పేర్కొంది. తెలంగాణ, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్ రాష్ట్రాల్లో ప్రజలు నిర్ణయాత్మక తీర్పు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేసింది.

ఎన్నికల యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సిద్ధంగా ఉందని.. దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని విశ్వసిస్తున్నట్టు తీర్మానంలో పేర్కొంది. శాంతిభద్రతలు, స్వేచ్ఛ, సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం వంటి ప్రజల కోరికలను నెరవేరుస్తామని తెలిపింది. హైదరాబాద్ తాజ్‌కృష్ణ హోటల్లో శనివారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో మహిళాబిల్లు, జన, కులగణన, నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగం, మణిపుర్లో హింస, తదితర 14 కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేసిన విషయం తెలిసిందే.



# మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే!



- అంతర్గతంగా వారు కలిసిపోయారు.. బయటికి మాత్రం విమర్శలు: ఖర్గే
- మేం ఓట్ల కోసం తెలంగాణ ఇవ్వలేదు.. ఇక్కడి ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకుని ఇచ్చాం
- వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెద్దామని పిలుపు
- రైతు భరోసా ప్రకటన చేసిన ఖర్గే

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (మనం న్యూస్): ప్రధానమంత్రి మోదీ, సీఎం కేసీఆర్ బయటకు వేర్వేరుగా ఉన్నట్లు కనిపించినా, అంతర్గతంగా ఇద్దరూ ఒక్కటే అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ-టీమ్ అని వ్యాఖ్యానించారు. ఓట్ల కోసం కేసీఆర్, మోదీ ఎన్నో అబద్ధాలు చెబుతారని, రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తెలివిగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చేందుకు రేవంత్రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులంతా కృషి చేస్తున్నారని, కార్యకర్తలు సైతం శ్రమటోడ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. తుక్కుగూడలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన విజయభేరి బహిరంగ సభలో ఖర్గే మాట్లాడారు. తెలంగాణకు స్వాతంత్ర్యం ఇచ్చింది... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

### మేం మాట ఇస్తే చేసి చూపుతాం

కాంగ్రెస్ వాగ్దానం ఇస్తే.. దాన్ని తప్పక నెర వేరుస్తుందని, ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత చట్టం ఇలా ఎన్నింటినో పార్టీ తెచ్చిందని ఖర్గే చెప్పారు. 'కొందరు ఏమీ చేయకుండానే వాళ్లే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినట్టు ఎంతో ప్రచారం చేసుకుంటూ ఉంటారు. కానీ, ఈ దేశంలో పేదలు, ఆదివాసీలు, ఎస్సీలు, పేద రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో పనులు చేసింది. సోనియా వాగ్దానం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చారు.

ఓట్ల కోసం ప్రత్యేక తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను, బాధను అర్థం చేసుకుని సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు మీరు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు. కానీ, ఈ రోజు మా కష్టం పదేళ్లు వృథాగా పోయింది. ఈ పదేళ్లలో మేం అనుకున్న రీతిలో ఇక్కడ అభివృద్ధి జరగలేదు' అని అన్నారు. సోనియాగాంధీ చెప్పింది చేస్తారని, కేసీఆర్ చెప్పింది చేయరని పేర్కొన్నారు.

### కేసీఆర్ అప్పులపాలు చేశారు

మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఈ పదేళ్లలో దివాలా తీసే స్థితికి తెచ్చారని ఖర్గే మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు భూమి ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్... బడ్జెట్ లేదంటూ చేతులెత్తేశారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఓవైపు మోదీ అమ్ముతూ తన స్నేహితులను ధనవంతులను చేస్తున్నారని దుయ్యబట్టారు.

మరోవైపు కేసీఆర్ తెలంగాణలోని ప్రభుత్వరంగ సంస్థలను నష్టాల్లోకి నెట్టి వాటిని విక్రయించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఓట్ల కోసం అబద్ధాలతో మోసగించే మోదీ, కేసీఆర్ విషయంలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా వస్తుందన్న విశ్వాసం కలుగుతోందని ఖర్గే చెప్పారు.

### రైతు భరోసా ప్రకటించిన ఖర్గే

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా పథకం కింద ఏటా రైతులకు, కౌలు రైతులకు ఒక్కో ఎకరాకు రూ.15 వేలు ఆర్థికసాయం ఇస్తామని ఖర్గే ప్రకటించారు. భూమిలేని రైతు కూలీలకు ప్రతి సంవత్సరం రూ.12,000 ఇచ్చి భరోసా ఇస్తామన్నారు. అదేవిధంగా వరికి కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాల్కు రూ.500 బోనస్ కూడా ఇస్తామని హామీ చెప్పారు.






# ఆసియా కప్ మనదే

## శ్రీలంకపై భారత్ ఘన విజయం

ఆసియా కప్ 2023ను టీమ్ఇండియా సొంతం చేసుకుంది. ఫైనల్లో శ్రీలంకను చిత్తుగా ఓడించి రికార్డుస్థాయిలో ఎనిమిదోసారి టైటిల్ను ఎగరేసుకుపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక బ్యాటర్లు.. భారత బౌలర్ల ధాటికి విలవిల్లాడారు. మన బౌలర్ల దెబ్బకు లంక 50 పరుగులకే కుప్పకూలింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని టీమ్ఇండియా వికెట్ నష్టపోకుండా 6.1 ఓవర్లలోనే ఛేదించింది. టీమ్ఇండియా ఈ మ్యాచ్లో లంకను 50 పరుగులకే ఆలౌట్ చేసి 23 ఏళ్ల పరాభావానికి ప్రతీకారం తీర్చుకుంది. 2000 సంవత్సరంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ భారత్, శ్రీలంక మధ్య జరిగింది. షార్జా వేదికగా జరిగిన ఆ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన లంక నిర్ణీత 50 ఓవర్లలో 299/5 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు పూర్తిగా విఫలమ్యారు. 54 పరుగులకే ఆలౌటై 245 రన్స్ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దీంతో ఓ వన్డే టోర్నీ ఫైనల్లో తక్కువ స్కోరు చేసిన జట్టుగా భారత్ అనవసరపు రికార్డు అందుకుంది. ఇప్పుడు భారత్ అదే శ్రీలంకను 50 పరుగులకే ఆలౌట్ చేసి 28 ఏళ్ల తర్వాత ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది.

మరిన్ని రికార్డులు

రోహిత్ శర్మ సారథ్యంలో భారత్కిది రెండో ఆసియా కప్. 2018లోనూ (బంగ్లాదేశ్తో ఫైనల్) హిట్మ్యాన్ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఆసియా కప్ సాధించింది.

భారత్కు రెండుసార్లు ఆసియా కప్ను అందించిన మూడో కెప్టెన్గా రోహిత్ రికార్డు సృష్టించాడు. రోహిత్ కంటే ముందు (అజహరుద్దీన్ 1990, 1995), ధోనీ (2010, 2016) ఈ ఘనత అందుకున్నారు.

ఆసియా కప్లో అత్యల్ప స్కోరు (50) చేసిన జట్టు శ్రీలంక. అంతకుముందు ఈ రికార్డు బంగ్లాదేశ్ (87.. 2000లో పాకిస్థాన్) పేరిట ఉండేది.

వన్డేల్లో భారత్పై అత్యల్ప స్కోరు చేసిన జట్టు శ్రీలంక. 2014లో బంగ్లాదేశ్ 58 పరుగులు చేసింది.

ఈ మ్యాచ్లో భారత్ 263 బంతులు మిగిలుండగానే విజయం సాధించింది. బంతులపరంగా టీమ్ఇండియాకిదే అతిపెద్ద విజయం. అంతకన్నా ముందు 2001లో కెన్యాపై 231 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

ఓ వన్డే టోర్నీ ఫైనల్లో బంతులపరంగా అతిపెద్ద విజయం. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా (226 బంతులు ఇంగ్లాండ్పై 2003లో) పేరిట ఉండేది.

వన్డే టోర్నీ ఫైనల్లో 10 వికెట్ల తేడాతో విజయం సాధించడం ఇది మూడోసారి మాత్రమే. అంతకుముందు భారత్ (జింబాబ్వేపై 1998లో), ఆస్ట్రేలియా (ఇంగ్లాండ్పై 2003లో) ఈ ఘనత సాధించాయి.

భారత్కు ఇది ఎనిమిదో ఆసియా కప్. శ్రీలంక ఆరుసార్లు విజేతగా నిలిచింది.

# ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంక చిత్తు..

## 23 ఏళ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకున్న భారత్

వన్డే ప్రపంచకప్ ముందు టీమ్ ఇండియా అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. శ్రీలంక వేదికగా జరిగిన ఆసియాకప్-2023ను సొంతం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్లో ఆతిథ్య జట్టు శ్రీలంకపై 10 వికెట్ల తేడాతో విజయం సాధించి, ఎనిమిదోసారి ఆసియాకప్ను దక్కించుకుంది. భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ (6/21) శ్రీలంక బ్యాటింగ్ వెన్ను విరగొట్టిన వేళ 50 పరుగులకే లంకేయులు కుప్పకూలారు. ఆ తర్వాత బ్యాటింగ్కు దిగిన ఓపెనర్లు శుభ్మన్ గిల్ (27; 19 బంతుల్లో 6 ఫోర్లు), ఇషాన్ కిషన్ (23; 18 బంతుల్లో 3 ఫోర్లు) వికెట్ కోల్పోకుండా భారత్ను విజయ తీరాలకు చేర్చారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన శ్రీలంక.. భారత బౌలర్ల దెబ్బకు 15.2 ఓవర్లలో 50 పరుగులకే కుప్పకూలింది. టీమ్ఇండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ (6/21) ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి శ్రీలంకను దెబ్బ కొట్టాడు. ఇదే క్రమంలో వన్డేల్లో తన అత్యుత్తమ గణాంకాలను నమోదు చేసుకున్నాడు. ఆసియా కప్లో అతడికిదే బెస్ట్ బౌలింగ్ కావడం విశేషం. శ్రీలంక ఇన్నింగ్స్లో కుశాల్ మెండిస్ (17) టాప్ స్కోరర్ కావడం గమనార్హం. ఐదుగురు బ్యాటర్లు డకౌట్గా పెవిలియన్కు చేరారు. కుశాల్ పెరీరా, సదీరా సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ, డాసున్ శనక, పతిరన పరుగులేమీ చేయలేదు. మిగిలినవారిలో పాథుమ్ నిశాంక (2), ధనంజయ డిసిల్వా (4), దునిత్ వెల్లలాగె (8) సింగిల్ డిజిట్కే పరిమితమయ్యారు. చివర్లో దుషాన్ హేమంత (13) కాస్త పరుగులు చేయడంతో శ్రీలంక స్కోరు ఆమాత్రమైనా చేయగలిగింది. దీంతో భారత్ ఎదుట 51 పరుగుల స్వల్ప లక్ష్యం మాత్రమే ఉంది. సిరాజ్ 6 వికెట్లు.. హార్దిక్ పాండ్య మూడు, బుమ్రా ఒక వికెట్ తీశారు.



## క్యూరేటర్లు, గ్రౌండ్స్మెన్స్కు భారీ నజరానా

దిల్లీ: ఆసియా కప్ టోర్నీలో భాగంగా కొలంబో, క్యాండీ క్రికెట్ మైదానాల్లో పని చేసిన క్యూరేటర్లు, గ్రౌండ్స్మెన్స్కు భారీ నజరానాను ప్రకటించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్, శ్రీలంక క్రికెట్ ఆధ్వర్యంలో 50 వేల యూఎస్ డాలర్లను వారికి అందజేయనున్నట్లు బీసీసీఐ కార్యదర్శి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు జయ్షా వెల్లడించారు. వారి నిబద్ధత, కృషి వల్లే ఆసియా కప్ 2023 మరపురాని దృశ్యంగా మారిందని ట్వీట్ చేశారు. ఆసియా కప్ మ్యాచ్ల వేళ వర్షాలు పడినప్పుడల్లా గ్రౌండ్ సిబ్బంది వీలైనంత త్వరగా మైదానాలను తయారుచేసి అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే.

## ఒకే ఓవర్లో 4 వికెట్లు..

### సిరాజ్ దెబ్బకు శ్రీలంక బ్యాటర్ల బేజార్!

ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంకపై భారత బౌలర్లు అదరగొట్టేస్తున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆనందం కాసేపైనా శ్రీలంక అభిమానులకు లేకుండాపోయింది. భారత బౌలర్ల ధాటికి లంక ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలుతోంది. మరీ ముఖ్యంగా మహమ్మద్ సిరాజ్ ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. ఇదే క్రమంలో ఐదు వికెట్ల ప్రదర్శనతో దూసుకుపోతున్నాడు. తొలుత బుమ్రా వికెట్ల వేటను ప్రారంభించగా.. సిరాజ్ తన వంతు అందిపుచ్చుకున్నాడు. శ్రీలంక బ్యాటర్లు సమరవిక్రమ, చరిత్ అసలంక, డాసున్ శానకలను డకౌట్ చేసిన సిరాజ్.. ధనంజయ డిసిల్వా (4), నిస్సాంక (2)ను పెవిలియన్కు చేర్చాడు. దీంతో వన్డేల్లో 50+ వికెట్ల క్లబ్లోకి చేరిపోయాడు. వన్డే కెరీర్లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేయడం విశేషం.





మనం సినిమా
manamcinema

## అప్పుడు నేనూ విజయ్ దేవరకొండ నిరాశకు గురయ్యాం: నవీన్ పొలిశెట్టి

హీరోగా ఎదిగే క్రమంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నటుడు నవీన్ పొలిశెట్టి తెలిపారు. ముంబయిలో అవకాశాల కోసం ప్రయత్నించిన రోజుల్లో కడుపునిండా భోజనం తినడానికి కూడా డబ్బుల్లేక బాధపడ్డానన్నారు. ఇక్కడ సక్సెస్ కంటే ముందు ఇలాంటి ఎన్నో కష్టాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని.. కాబట్టి సినిమా పరిశ్రమలోకి వచ్చేవారు వీటికి ముందుగానే సిద్ధపడాలని తెలిపారు. అనంతరం బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ గురించి మాట్లాడుతూ.. అతడు చనిపోయిన సమయంలో తాను ఎంతో బాధకు గురయ్యానని అన్నారు. ఆ బాధ నుంచి బయటకు రావడానికి రెండు నెలల సమయం పట్టిందన్నారు. 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్' రోజులను గుర్తు చేసుకుంటూ.. ''లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్'లో నేనూ విజయ్ దేవరకొండ చిన్న రోల్స్ పోషించాం. హీరో పాత్ర కోసం మేమిద్దరం ఆడిషన్కు వెళ్లాం. చిన్న రోల్స్ ఇచ్చారు. అప్పుడు కాస్త నిరాశకు గురయ్యాం. అక్కడి నుంచి ఈ స్థాయి దాకా మేము రాగలిగామంటే ప్రేక్షకుల ఆదరణే కారణం. ఇప్పటికే మేమిద్దరం తరచూ మెస్సేజ్లు చేసుకుంటూ ఉంటాం'' అని ఆయన తెలిపారు.

## కూల్, స్టైలిష్గా విజయ్..

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ సినిమాలకు తమిళంతో పాటు తెలుగులో కూడా సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్లో నటిస్తున్న చిత్రం లియో. ఇప్పటికే విడుదల చేసిన లియో ఫస్ట్ లుక్, టైటిల్ ప్రోమో గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తు న్నాయి. సితార ఎంటర్టైన్మెంట్స్ ముందుగా అందించిన అప్డేట్ ప్రకారం లియో తెలుగు పోస్టర్ను లాంఛ్ చేశారు మేకర్స్. విజయ్ కూల్గా, స్టైలిష్ గా కనిపిస్తున్న తాజా నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. కశ్మీర్ లొకేషన్లో పరుగులు పెట్టడం కూడా పోస్టర్లో చూడొచ్చు. యాక్షన్ ఎంటర్టైనర్గా వస్తోన్న లియోకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. లియో నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన నా రెడీ సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడు తోంది. లియో అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్గా విడుదల కానుంది. నిశ్శబ్దంగా ఉంది.. యుద్ధానికి దూరంగా ఉండండి.. అనే క్యాప్షన్ ఇచ్చింది లోకేశ్ కనగరాజ్ టీం.







ప్రముఖ నటి కీర్తి సురేశ్ పెళ్లంటూ మళ్లీ రూమర్స్ తెరపైకి వచ్చాయి. సంగీత దర్శకుడు అనిరుధ్ని ఆమె వివాహం చేసుకోబోతున్నారని మరోసారి ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో కీర్తి సురేశ్ తండ్రి సురేశ్ కుమార్ స్పందిం చారు. ఆ వార్తల్లో నిజం లేదంటూ వాటిని ఖండించారు. ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి రూమర్స్ క్రియేట్ చేస్తున్నారన్నారు. కీర్తి సురేశ్ పెళ్లిపై వదంతులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో పలుమార్లు వచ్చిన రూమర్సును కీర్తి సురేశ్, ఆమె కుటుంబ సభ్యులు ఖండించినా మళ్లీ రావడం గమనార్హం. కీర్తి సురేశ్, అనిరుధ్ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే వీరిద్దరూ మూడుముళ్ల బంధంతో ఒక్కటికానున్నరంటూ కొన్నాళ్ల క్రితమే పలు ఆంగ్ల పత్రికల్లో వార్తలు, నెట్టింట పోస్టు వెలిశాయి. ఆ సమయంలో కీర్తి స్పందిస్తూ.. ''నా పెళ్లి గురించి వస్తోన్న వార్తలు, పోస్టు చూసి షాకయ్యా. కొంతమంది నెటి జన్లు సోషల్ మీడియా వేదికగా ఇప్పటికే, మూడు, నాలుగు సార్లు నాకు పెళ్లి చేసేశారు. సమయం వచ్చినప్పుడు తప్పకుండా వివాహం చేసుకుంటా'' అని తెలిపారు. అనిరుధ్ తనకు మంచి స్నేహితుడని చెప్పారు. తన స్నేహితుడితో కలిసి దిగిన ఫొటోను కీర్తి సురేశ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. 'కీర్తికి కాబోయే వరుడు ఇతడే' అంటూ పలు వెబ్సైట్లు కథనాలు అల్లాయి. ఆ సమయంలో సురేశ్ కుమార్ వాటిని ఖండిస్తూ ఓ వీడియో విడుదల చేశారు. ''కీర్తి సురేశ్కు పెళ్లి కుదిరితే మీడియాకు, ప్రజలకు ముందుగా మేమే చెబుతాం. ఇలాంటి సున్నితమైన విషయా లపై రూమర్స్ క్రియేట్ చేయొద్దన్నారు.




## ఆ సంగీత దర్శకుడితో కీర్తి సురేశ్ పెళ్లంటూ వార్తలు..

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.